


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 24 సెప్టెంబర్ 2025 11 పేజీలు




# దేవి నవరాత్రులు...
# భక్తి..శక్తి..సంస్కృతి సమ్మేళనం..

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రంగా, వైభవంగా జరుపుకునే పండుగల్లో దేవి నవరాత్రులు ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. ఆశ్వయుజ శుద్ధ పాద్యమి నుంచి విజయదశమి వరకు తొమ్మిది రోజులు, పది రాత్రులు జరిగే ఈ ఉత్సవం శక్తి ఆరాధనకు ప్రతీకగా భావించబడు తుంది.దేవి నవరాత్రులు మన సంస్కృతి, సంప్రదాయాల వైభవానికి ప్రతీక. భక్తి, శక్తి, సౌభాగ్యం, జ్ఞానం సమ్మేళనంగా జరుపుకునే ఈ తొమ్మిది రోజుల పండుగ భక్తులకు కొత్త ఉత్సాహం, విశ్వాసాన్ని కలిగిస్తుంది. సమాజంలో శాంతి, సుభిక్షాలు నిండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఇంటా అమ్మవారి ఆరాధన ఘనంగా కొనసాగుతుంది. ఈ ఏడాది సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరగనున్న దేవి నవరాత్రుల కోసం ఆలయాలు, సంఘాలు, మఠాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసుకున్నాయి.

- తొమ్మిది రోజులు...అమ్మవారి తొమ్మిది రూపాలు
- భక్తికి, బలానికి ప్రతీక నవరాత్రులు
- అత్యంత పవిత్రంగా, వైభవంగా దేవి నవరాత్రులు
- ప్రజల్లో ఉప్పొంగే భక్తి భావన
- ఊరు వాడల్లో వైభవంగా నవరాత్రి వేడుకలు
- అమ్మవారి భక్తులు స్వీకరించే "భవాని దీక్ష" లు

2లో





### అంగన్‌వాడీ అవకతవకలపై
# కలెక్టర్ సీరియస్

- అధికారులపై కొరడా
- టీచర్ తొలగింపు... సూపర్ వైజర్‌కు షోకాజ్ నోటీసు
- సిడిపిఓకు మెమో జారీ



సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టులోని రంగాపూర్ గ్రామ అంగన్ వాడీ కేంద్రం నుండి పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం పక్కదారి పట్టడంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని బాధ్యులైన అధికారుల పై కొరడా ఝులిపించింది. హుజురాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ సమీపంలో గల రేణుక ఎల్లమ్మ వైన్స్ పర్మిట్ రూంలో అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పిల్లలకు సరఫరా అయ్యే కోడిగుడ్లు మద్యం బాబులకు ఆహారంగా అమ్ముతున్నారన్న (మిగతా 2లో)



### రాజేశ్వరి, బ్రహ్మచారిణి
# అలంకారాలలో అమ్మవారి దర్శనం

సూర్య, వేములవాడ

2లో



### సింగరేణి కార్మికుల నోట్లో మట్టి కొట్టిన
# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

-గని కార్మికుల సమస్యలకు రాజకీయ రంగు పులమకండి

-తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

సూర్య-గోదావరిఖని

2లో

# దేవి నవరాత్రులు...
# భక్తి..శక్తి.. సంస్కృతి సమ్మేళనం

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

పురాణాల్లో పేర్కొన్నట్లుగా రాక్షసరాజు మహిషాసురుడు భూలోకాన్ని, దేవలోకాన్ని జయించి దురాక్రమణలు ప్రారంభించాడు. ఆ సమయంలో దివ్య శక్తుల సమాహారంగా దుర్గాదేవి అవతరించి తొమ్మిది రోజులపాటు మహిషాసురునితో ఘోర యుద్ధం సాగించారు. పదవ రోజున మహిషాసురుణ్ని సంహరించి భూలోకానికి శాంతి, సుభిక్షాలను అందించారు. ఆ విజయోత్సవాన్ని ఈ రోజున మనం విజయదశమిగా జరుపుకుంటాం.

- తొమ్మిది రోజుల ఆరాధన

నవరాత్రుల్లో ప్రతి రోజు అమ్మవారి ఒక ప్రత్యేక రూపాన్ని ఆరాధిస్తారు.

1. శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి (శైలపుత్రి) అవతారం – భూమాత రూపం, స్థిరత్వానికి ప్రతీక
2. శ్రీ గాయత్రీ దేవి (బ్రహ్మచారిణి) అవతారం – తపస్సు, జ్ఞానానికి ప్రతీక
3. శ్రీ అన్నపూర్ణ దేవి (చంద్ర ఘంట) అవతారం – ధైర్యం, పరాక్రమానికి ప్రతీక
4. శ్రీ కాత్యాయని దేవి (కూష్మాండ ) అవతారం – సృష్టి శక్తి ప్రసాదకురాలు
5. శ్రీ మహాలక్ష్మి దేవి (స్కంద మాత) అవతారం – తల్లితనానికి ప్రతీక
6. శ్రీ లలితాదేవి (కాత్యాయని) అవతారం – ధర్మ పరిరక్షకురాలు
7. శ్రీ మహా చండీ దేవి – (కాళరాత్రి) అవతారం – చెడును సంహరించే శక్తి
8. శ్రీ సరస్వతి దేవి (మహాగౌరీ) అవతారం– పవిత్రత, మంగళకరతకు ప్రతీక
9. శ్రీ దుర్గా దేవి (సిద్ధి రాత్రి) అవతారం – జ్ఞానం, సంపద, విజయప్రదాత





ఈ తొమ్మిది రూపాలు భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని, సౌఖ్యాన్ని, సౌభాగ్యాన్ని ప్రసాదిస్తాయని విశ్వాసం. నవరాత్రుల ప్రారంభంలో భక్తులు గరస్థాపన (కలశ ప్రతిష్ఠ) చేస్తారు. రోజువారీగా దీపారాధన, స్తోత్రపఠనం, చండీహోమాలు, లలితా సహస్రనామ పారాయణం నిర్వహిస్తారు. గృహాల లో బొమ్మల కొలువు, బతుకమ్మ పండుగలు, దండారాములు ప్రత్యేక ఆకర్షణలు. స్త్రీలు సాంప్రదాయ దుస్తులతో అమ్మవారిని ఆరాధించడం, చిన్నారులను కుమారికల పూజ చేయడం విశేషం. దేవాలయాలు, మఠాలు ఈ కాలంలో అఖండ దీపారాధనలతో, పుష్పాలతో కళకళలాడుతాయి. నవరాత్రులు కేవలం ఆధ్యాత్మిక ఉత్సవాలు మాత్రమే కాకుండా, సాంస్కృతిక పండుగలకు కూడా ప్రతీక. ఈ తొమ్మిది రోజులపాటు కళారంగం, నృత్యరంగం, సంగీతరంగం వేదికలపై అమ్మవారికి అంకితం చేసిన కార్యక్రమాలు జరుగుతాయి. గ్రామాలు, పట్టణాలు, నగరాలు మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడుతాయి.నవరాత్రుల ముగింపు రోజు విజయదశమి. ఈ రోజున విద్యారంభం, ఆయుధపూజ, వాహనపూజ, పుస్తకపూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ రోజు అజ్ఞానం పై జ్ఞానం, చెడుపై మంచి విజయం సాధించిన రోజుగా గుర్తింపు పొందింది.

**- అమ్మవారి భక్తులు స్వీకరించే "భవాని దీక్ష" లు**

ముఖ్యంగా ప్రతి ఏటా అమ్మవారి భక్తులు స్వీకరించే "భవాని దీక్ష" లు ఎంతో ప్రాముఖ్యమైనవి.వేలాది మంది భక్తులు తమ శక్తి కొలది 108 రోజులు, 41 రోజులు, 21 రోజులు, 11 రోజుల కోసం నవరాత్రి దీక్షను ప్రతి ఏటా స్వీకరిస్తు నియమనిష్ఠలతో అమ్మవారిని సేవిస్తూ తరిస్తారు. నవరాత్రోత్సవాలలో భవాని దీక్ష చేపట్టి అమ్మవారిని భక్తితో కొలిస్తే ఎలాంటి బాధనుంచైనా ఉపశమనం లభిస్తుందని సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం భక్తులలో ఉంది. స్త్రీ, పురుష భేదములు లేకుండా అందరూ విశిష్ట భవానీ దీక్షను ఆచరిస్తారు.

# అంగన్ వాడీ అవకతవకలపై కలెక్టర్ సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సీరియస్ గా తీసుకొని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతిని విచారణకు ఆదేశించింది. దీంతో శనివారం డిడబ్ల్యు సరస్వతి, హుజురాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్ లు హుజురాబాద్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ వైన్స్ పర్మిట్ షాప్ లో, రంగాపూర్ గ్రామ%శీ%లోని అంగన్ వాడీ కేంద్రం – 1 లో సమగ్ర విచారణ జరిపారు. ఈ విచారణలో అంగన్ వాడీ టీచర్ రాజమ్మ, సూపర్ వైజర్ శిరీష, వైన్స్ పర్మిట్ రూమ్ యజమాని వెంకటేశ్వర్లు, కోడి గుడ్లను విక్రయించిన అంగన్ వాడీ టీచర్ భర్తను విచారణ జరిపి కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. కాగా మంగళవారం నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ రంగాపూర్ – 1 అంగన్‌వాడీ కేంద్రం టీచర్ రాజమ్మను తక్షణమే విధుల నుండి తొలగిస్తూ (టర్మినేషన్) ఉత్తర్వులు జారీ చేశారు. అక్రమాలకు సంబంధించి బాధ్యత వహించాల్సిన సూపర్ వైజర్ శిరీషకు షోకాజ్ నోటీసులు జారీ చేయగా, హుజురాబాద్ సిడిపిఓ మరాఠీ సుగుణకు మెమో జారీ చేశారు. ?ఈ సంఘటన అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో జరుగుతున్న అక్రమాలను వెలికి తీసిందని, నిరుపేదలకు, చిన్నారులకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతుండటం పై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ఘటనపై మరింత లోతుగా విచారణ కొనసాగుతుందని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆమె అన్నారు.



# హుజురాబాద్ నియోజకవర్గం కు 2.08 కోట్ల నిధులు మంజూరు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలలోని పలు గ్రామాలలో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం 2.08 కోట్ల రూపాయల ఎస్.డి.ఎఫ్ నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇల్లంతకుంట మండలానికి 15 లక్షల రూపాయలు, హుజురాబాద్ మండలానికి 1.03.50 కోట్ల రూపాయలు, జమ్మికుంట మండలానికి 29. 70 లక్షల రూపాయలు, వీణవంక మండలానికి 60 లక్షల రూపాయలు ప్రభుత్వం 38 అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో చిన్న చెరువు వద్ద మిగిలిన పనులకు కోసం ఐదు లక్షలు, సీసీ రోడ్డు కోసం ఐదు లక్షలు, ఐమాక్స్ లైట్ల ఏర్పాట్లకు 1.50 లక్షల రూపాయలు, పెద్ద పాపయ్య పల్లి లో ఐమాక్స్ లైట్ల కోసం 1.50 లక్షలు, హుజురాబాద్ హనుమాన్ దేవాలయం అభివృద్ధి కోసం 20 లక్షలు, షాదీఖానా కాంపౌండ్ వాల్ కోసం 10 లక్షలు, కొత్తపల్లి మహిళా సంఘ భవనానికి 5 లక్షలు, 30వ వార్డులో రెండు సీసీ రోడ్ల కోసం 10 లక్షలు, హాకీ క్లబ్ పనుల ప్రగతికి ఐదు లక్షలు, ఇప్పలనర్సింగాపూర్ మహిళా సంఘ కాంపౌండ్ వాల్ కు రెండున్నర లక్షలు, ఎనిమిదో వార్డులోని బస్తీ దవఖాన మిగులు పనులకు ఐదు లక్షలు, షాదీఖానా కాంపౌండ్ వాల్ కు 7 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

# రాజేశ్వరి, బ్రహ్మచారిణి అలంకారాలలో అమ్మవారి దర్శనం

**సూర్య వేములవాడ**



వేములవాడ రాజన్న ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.రెండవ రోజు అమ్మవారు రాజేశ్వరి దేవి, బ్రహ్మచారిణి దేవి అలంకారాలలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో లక్ష్మీ గణపతి స్వామికి అథర్వశీర్ష పఠనంతో అభిషేకం, రాజరాజేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి మహాభిషేకం, షష్టి ఉపచార పూజలు జరిగాయి. అలాగే, గాయత్రి హెూమం, పరివార దేవతల ఆరాధన, పారాయణాలు, దేవీ భాగవత పురాణ ప్రవచనాలు నిర్వహించబడ్డాయి. సాయంత్రం వాహనసేవతో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

# సింగరేణి కార్మికుల నోట్లో మట్టి కొట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి బొగ్గు గని కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి వెలుగులు అందిస్తుండగా.. ఆ కార్మికుల నోట్లో మట్టి కొట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే చెందుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆమె మార్గమధ్యలో పట్టణంలోని మున్సిపాలిటీ జంక్షన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ లాభాల వాటా విషయంలో కాంగ్రెస్ పార్టీ గత ఏడాది చేసిన మోసం మళ్ళీ ఇప్పుడు కూడా చేసిందని తప్పు పట్టారు. లాభాల వాటా అనేది కార్మికుల హక్కు అని, వారికి భిక్షం వేసినట్లు మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పెద్దల తీరును ఆమె మరో మారు తప్పు పట్టారు. తప్పుడు లెక్కలు చూపిస్తూ కార్మికులకు న్యాయంగా రావాల్సిన వాటా డబ్బులను పక్కదారి పట్టించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. సింగరేణి బొగ్గు గని కార్మికులు చిందించే చెమట ద్వారానే మన ఇంట్లో బల్బులు, ఫ్యాన్లు, ఏసీలు పనిచేస్తున్నాయనే కనీస మానవతా దృక్పథం లేకుండా శ్రమ దోపిడి చేయడం పట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని సింగరేణి కార్మికులతో పాటు వారి కుటుంబాలు, ప్రజలు తిరస్కరించే రోజు దగ్గరలోనే ఉందని జోస్యం చెప్పారు. క్షేత్ర స్థాయిలో ప్రకటించాల్సిన లాభాల వాటాను ముఖ్యమంత్రి తన మంత్రివర్గ సహచరులు, ఎమ్మెల్యేలతో కలిసి హంగు ఆర్భాటాలతో ప్రకటించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి సింగరేణి కార్మికులకు సంబంధించిన సమస్యలు, అంశాలను స్వయంగా తెలుసుకొని వాటికి పరిష్కారం మార్గం చూపించాలని, సింగరేణి కార్మికుల సమస్యలకు రాజకీయ రంగు పులమకూడదని కోరారు. కవిత వెంట సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు నిట్టూరి రాజు తదితరులు ఉన్నారు.

# ఘనంగా పుట్టిన రోజు వేడుకలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని టీఎన్జీవోల సంఘం, రోడ్లు-భవనాలు శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంలో టీఎన్జీవోల సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ప్రధాన అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కార్యదర్శి అరవింద్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహా స్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, హరికృష్ణ, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా నాయకులు ఇరుమల్ల శారద, రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, నరేష్ గౌడ్, సునిత, శైలజ, సుస్మిత, వెంకట్ రెడ్డి, అజ్గర్ అలి కరుణాకర్ లవ కుమార్ కమలాకర్ శ్రీనివాస్ కామ సతీష్ గిరిధర్ రావు,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, రోహిత్ తదితరులు కూడా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 24 సెప్టెంబర్ 2025



# హత్య కేసులో నిందితుల రిమాండ్

## - పరారీలో మరో నిందితుడు - ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని నంది కమాన్ వద్ద రెండు రోజుల క్రితం జరిగిన సిరిగిరి రమేష్ హత్య కేసులో ఏద్దండి వెంకటేష్, అలా వంశీలను అరెస్టు చేసి, రిమాండ్ చేసినట్లు ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. మంగళవారం కేసు వివరాలను ఏఎస్పీ వెల్లడించారు. చందుర్తిలో గల భూమిని ఎస్సి కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ నిమిత్తం చిర్రం రవి మృతుడు సిరిగిరి రమేష్ కు రిజిస్ట్రేషన్ చేశాడు. తదుపరి చిర్రం రవికి పెట్రోల్ బంక్ ఇవ్వకపోగా, తిరిగి భూమిని రిజిస్ట్రేషన్ కూడా చెయ్యలేదు. ఈ క్రమంలో సిరిగిరి రమేష్ ఈ భూమి నాదే అంటూ, అమ్ముదామని ప్రయత్నాలు మొదలు పెట్టాడు. ఇట్టి విషయం తెలుసుకున్న చిర్రం రవి తన భూమి తనకు దక్కాలంటే సిరిగిరి రమేష్ ను అంతం చెయ్యాలని నిర్ణయించుకొని ఎద్దండి వెంకటేష్, అలా వంశీ లకు సూపరి ఇచ్చి



పథకం ప్రకారం సెప్టెంబర్ 19వ రోజున రాత్రి అందాజ 08:00 గంటల సమయంలో పెద్దూరు సబ్ స్టేషన్ సమీపంలో కారు ఆపి, కారులో నిద్రిస్తున్న సిరిగిరి రమేష్ ను అలా వంశీ కదలకుండా గట్టిగా కాళ్లు పట్టుకొని ఉండగా, చిర్రం రవి కారు వెనక సీట్లో కూర్చొని సిరిగిరి రమేష్ ను కదలకుండా గట్టిగా పట్టుకోగా, డ్రైవర్ సీట్ లో కూర్చున్న ఏద్దండి వెంకటేశు వారితో తెచ్చుకున్న కత్తితో సిరిగిరి రమేష్ గొంతులో, చాతిపై పలు మార్లు పొడిచి హత్య చేశారు. తర్వాత సిరిగిరి రమేష్ చనిపోయడని నిర్ధారించుకొని ఎద్దండి వెంకటేష్ శవాన్ని కారులో తీసుకువచ్చి వేములవాడలోని నంది కమాన్ సమీపంలో గల రమేష్ యొక్క నందీశ్వర టౌన్ షిప్ వెంచర్ లో కారు వదిలిపెట్టి పారిపోయారు. పోలీసు వారు తమ గురించి వెతుకుతారనే భయంతో పారిపోతుండగా, వేములవాడలోని సాయి రక్షా దాబా సమీపంలో పోలీస్ వారు ఏద్దండి వెంకటేష్, అలా వంశీలను కారుతోయుక్తంగా పట్టుకొని వారి వద్ద నుండి ఒక ఇన్నోవా కారును, ఒక మొబైల్ ఫోన్, పెద్దండి వెంకటేష్, రమేష్ ను చంపడానికి ఉపయోగించిన కత్తిని సీజ్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని, ప్రస్తుతం చిర్రం రవి పరారీలో ఉన్నాడని ఏఎస్పీ పేర్కొన్నారు.

## చెవిలో చెట్ల కొమ్మలతో ప్రజా గొంతుక నిరసన

### - ప్రభుత్వానికి చెవిలో చెట్లు మొలిచాయా

**సూర్య, చందుర్తి.**



చందుర్తి మండలం ఎనుగల్ గ్రామం లోని పెద్దమ్మ ఆలయం వద్ద, అలాగే ఎల్లమ్మ ఆలయం వద్ద రెండు వంతెనలు నిర్మించాలని ప్రజా గొంతుక ఆధ్వర్యంలో చెవిలో చెట్ల కొమ్మతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా గొంతుక చీఫ్ పుప్పాల మోహన్ మాట్లాడుతూ గతంలో గ్రామస్తులు అంతా కలిసి గ్రామంలోని సమస్యలను ఎన్నిసార్లు ఎమ్మెల్యేకు విన్నవించిన వంతె నలు మంజూరు అయ్యింది అని చెప్పడం విడ్డూరంగా ఉంది అని మోహన్ అన్నారు, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ఎనగల్ గ్రామానికి రెండు వంతెనలు వెంటనే మంజూరు చేయాలని వారు కోరారు, ప్రజా గొంతుక చీఫ్ పుప్పాల మోహన్ కు మద్దతుగా గ్రామ యువకులు మద్దతు తెలపడం జరిగింది, వారందరూ కలిసి గ్రామ పెద్దమ్మ ఆలయం ముందు బ్రిడ్జి పైన చెవిలో చెట్ల కొమ్మలతో నిరసన కార్యక్రమం చేపట్టారు, ఇప్పటి కైనా ఎమ్మెల్యే గ్రామానికి విచ్చేసి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి వంతెనలు మంజూరు చేయాల్సిందిగా వారు కోరారు, లేని పక్షంలో ప్రజా గొంతుక ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు తప్పవని ప్రజా గొంతుక చీఫ్ పుప్పాల మోహన్ అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

## తెగులు సోకిన వరి పొలాన్ని పరిశీలించిన

### - మండల వ్యవాయాధికారి ప్రణిత

**సూర్య బోయినిపల్లి**



మండల ములోని దుంద్రపల్లి గ్రామం లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు సోకిన వరి పొలాన్ని మండల వ్యవసాయ అధికారి కె.ప్రణీత, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లక్ష్మణ్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఈ వానాకాలం లో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండి వరిలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు గమనించడమైనది. పిలక దశ లో ఆకులపై పసుపు రంగు మచ్చలు ఏర్పడి, వీటి చుట్టూ నీటి డాగు మచ్చలుగా ప్రారంభమై అంచుల వెంబడి అలలు మాదిరిగా పై నుండి క్రమేపీ మట్టల వరకు వ్యాపిస్తాయి. ఆకుల అంచులు పూర్తిగా ఎండిపోయి మధ్యభాగం మాత్రం పచ్చగా ఉంటుంది.తెగులు ఉధృతి పెరిగే కొద్దీ ఎండు చారలు ఒకదానితో ఒకటి కలుస్తూ వ్యాపిస్తుంది. ఈ తెగులు కలుగ చేసే బ్యాక్టీరియా నేలలో, మొక్కల అవశేషలలో, కలుపు మొక్కల లో జీవించి పంట కాలంలో పైరును ఆశిస్తుంది.సాగు నీటి ప్రవాహంతో, గాలితో కూడిన వర్షంతో ఈ బ్యాక్టీరియా ఒక పొలం నుండి వేరొక పొలానికి వ్యాపిస్తుంది. దీని నివారణకు తెగులు సోకిన పొలం నుండి సాగు నీటిని మురుగు కాల్వల ద్వారా బయటకి పంపాలి. యూరియా వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు.

## ముఖ్యమంత్రితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భేటీ

**సూర్య,వేములవాడ:2**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. శృంగేరి పర్యటన విషయాలను, జిల్లాలో పలు అంశాలను ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధిపై, జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో ప్రభుత్వ విప్ చర్చించారు.

## బిఆర్ఎస్ ఫ్లెక్సీల తొలగింపు నిరసన వ్యక్తం చేసిన కార్యకర్తలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజు బతుకమ్మ వేడుకలకు సిద్ధం చేసిన ఏర్పాట్లను మున్సిపల్ సిబ్బంది తొలగించడంపై ఆ పార్టీ నాయకు లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రోజు బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సిరిసిల్ల బతుకమ్మ ఘాటు వద్ద బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు చేశారు. స్టేజి ఏర్పాటు చేసి దాని చుట్టూ బిఆర్ఎస్ పార్టీ ఉట్టిపడేలా గులాబీ రంగు డేరాలను,బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయ గా భారీ వర్షం దృష్ట్యా కార్యక్రమాన్ని సిరిసిల్ల తెలంగాణ భవన్ కు మార్చ డం జరిగింది. మంగళవారం తెల్లవారుజాము న మున్సిపల్ అధికా రులు హుటాహుటిన వచ్చేసి టెంట్లను, ఫ్లెక్సీలను చింపేశారు. విషయం తెలుసు కున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బతుకమ్మ ఘాటుకు తరలివచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలను టెంట్లను చిప్పివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యా దు చేశారు.ఇలాంటి సంఘ టనలు పునరావతం కాకుండా ప్రభుత్వ అధికారులు,పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని, ఫ్లెక్సీలను చింపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని సిరిసిల్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు జిందం చక్రపాణి,రాష్ట్ర నాయ కులు బుల్లి రామ్మోహన్ డిమాండ్ చేశారు.

## రాజన్న ఈవో కార్యాలయం భీమేశ్వర సదన్‌కు తాత్కాలిక మార్పు

**సూర్య, వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఆలయంలోని కార్యాలయాలను తాత్కాలికంగా భీమేశ్వర సదన్‌కు మార్చారు. మంగళవారం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) కార్యాలయం కూడా భీమేశ్వర సదన్‌కు మార్చబడింది. ఈవో కార్యాలయంతో సహా ఇంజనీరింగ్, గణాంక, పరిపాలన, లీజుల విభాగాలు, ఇతర విభాగాలు భీమేశ్వర సదన్‌కు తాత్కాలికంగా మార్చబడ్డాయి. నూతనంగా ఏర్పాటు చేసిన ఈవో కార్యాలయంలో అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మార్పు ఆలయ విస్తరణ పనులు పూర్తయ్యే వరకు కొనసాగనుంది. తద్వారా ఆలయ పరిపాలన సజావుగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## ఆరోగ్య మహిళ శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



స్వస్త్ నారి స్వ సక్త్ పరివార్ అభియాన్ 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ప్రభుత్వ ఆసుపత్రులు, గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రాలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో నిర్వహించే ఆరోగ్య మహిళ శక్తివం తమైన కుటుంబ కార్యక్రమాన్ని ప్రత్యేక వైద్య నిపుణులతో నిర్వహించే వైద్య శిబిరాలను జిల్లాలో ని మహిళలు ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలనే లక్ష్యంతో వైద్య శిబిరాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ రజిత ఆదేశాల మేరకు డీఎంహెచ్వో మంగళ వారం రోజున వైద్య శిబిరా లను అకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీలలో భాగంగా చిన్న బోనాల గ్రామ పంచాయతీ,సిరిసిల్ల పట్టణంలోని పిహెచ్సి సుందరయ్య నగర్ వైద్య శిబిరాని సందర్శించి వచ్చే మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ నోటి, రొమ్ము,గర్భాశయ క్యాన్సర్,చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు సంబంధిం చినటువంటి వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించబడుతున్నా యని ఇట్టి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నోటి,గొంతు క్యాన్సర్ కు గురి కాకుండా పొగాకు వాడకాన్ని నిషేధించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు.

## గంభీరావుపేట ప్రీమియర్ లీగ్-6" ప్రారంభం

**సూర్య గంభీరావుపేట**



"గంభీరావుపేట ప్రీమియర్ లీగ్-6" మంగళవారం కేజీ టు పీజీ విద్యాలయ ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభమైంది. గంభీరావుపేట క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ క్రికెట్ ప్రీమియర్ లీగ్ కు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధి కటక మృత్యుంజయం, న్యాప్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు లు హాజరై ప్రారంభించారు. క్రీడలు ప్రతిభను వెలుగు తీసేందుకు దోహదపడతాయని వారు సూచించారు. ఈ క్రికెట్ క్రీడలు వారం రోజులపాటు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలోసెస్ డైరెక్టర్ నారాయణరావు, కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు హమీద్, కోడె రమేష్,పాపగారి వెంకటస్వామి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, బీజేపీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్ గ్రామ పురోహితులు పార్థసారథి శర్మ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎగదండి స్వామి గోగు లింగం యాదవ్ లతో పాటు పాలవూరు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# జగిత్యాల
బుధవారం 24 సెప్టెంబర్ 2025 4


## మహిళా సంఘాల ఉత్పత్తుల మేళా సందర్శనకి వెళ్లిన జిల్లా సమాఖ్య ప్రతినిధులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

హైదరాబాద్ హైటెక్ సిటీ శిల్పా రామంలో జరుగుతున్న జాతీయ స్థాయి వివిధ మహిళా సంఘాల ఉత్పత్తుల మేళా సందర్శన కి జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య ప్రతినిధులు వెళ్లడం జరిగింది.దేశంలోని ఆయా రాష్ట్రాలలో మహిళలు తయారు చేస్తున్న వివిధ ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాలను పరిశీలించడానికి జగిత్యాల జిల్లా నుండి జిల్లా సమాఖ్య ప్రతినిధులు, మండల సమాఖ్య ల ప్రతినిధులు సందర్శించడం జరిగింది. ఇట్టి సందర్శన లో ఆయా మహిళా సంఘాల వారు చేస్తున్న ఉత్పత్తులు, అమ్మకాలు, మార్కెటింగ్,తీసుకున్న లోను, శిక్షణలు, నాణ్యత ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించడం జరిగింది.ఇట్టి ప్రదర్శన ముఖ్య ఉద్దేశం, ఆయా జిల్లాలో మహిళలకు ఎలాంటి ఉపాధి



అవకాశాలు కల్పించవచ్చో, ఉత్పత్తి చేసిన వస్తువులకు, ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ సౌకర్యం సెర్ప్ ద్వారా ఎలా కల్పించడం జరుగుతుంది అనే విషయాలను రాష్ట్ర సెర్ప్ అధికారులు అవగాహన కల్పించడం జరిగింది. సెర్ప్ ఐబి డైరెక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతు మహిళా సంఘాల వారు ఎంటర్ ప్రెన్యూర్ పై దృష్టి సారించి, ఆర్థింగా ఎదగాలని, అందుకోసం జిల్లా, మండల సమాఖ్య లు కృషి చేయాలని అన్నారు.ప్రాజెక్టు మేనేజర్లు భీమయ్య, భారతి, డి.పి.యంలు కరుణాకర్, స్వర్ణలత తదితరులు అవగహన కల్పించడం జరిగింది.అంతకు ముందు ఉదయం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్, ఎపిడీ సునీత తదితరులు జగిత్యాల లో జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించడం జరిగింది.జిల్లా డిపియం రమేష్, జిల్లా ఎపియం వి.గంగాధర్, సిసి కే. సత్యనారాయణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి.సరోజన, కార్యదర్శి అమని, కోశాధికారి హరిత పద్దెనిమిది మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, సమాఖ్య సిబ్బంది భాగ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార వినియోగంపై అవగాహన

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల ప్రాజెక్ట్ పరిధిలో మోతె వాడ హెల్త్ సెంటర్, స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం, పోషణ మాసంలో భాగంగా వంటకాల అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా జగిత్యాల సిడిపిఓ మమత మాట్లాడుతూ పోషణ మాసంలో భాగంగా షెడ్యూల్ ప్రకారం ప్రతి సెంటర్ లో స్థానిక ఉత్పత్తులు, స్వదేశి బొమ్మల తయారీ, స్థానిక వంటకాల తయారీ ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణీ లు, బాలింతలు తీసుకోవలసిన పౌష్టిక ఆహారం, జాగ్రత్తలు, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సామ్, మామ్ పిల్లలకు హెల్త్ చెక్ అప్స్, పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ భాగంగా జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్వో శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ అధికారి డా.జైపాల్ రెడ్డి, డా. శ్రీనివాస్, డా. స్రవంతి పాల్గొన్నారు.

## తండ్రిని గెంటేసిన కొడుకు
## ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన బైరిగాని తిరుపతయ్య ను కొడుకు సోమవారం రాత్రి ఇంట్లోంచి గెంటివేశాడు.దీంతో సదరు వృద్ధుడు సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించారు.తన ఇంట్లో రాత్రి ఆశ్రయమిచ్చి మంగళవారం ఉదయమే తిరుపతయ్య కొడుకు, కోడలును సంఘ కార్యాలయంకి పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.వారు స్పందించి తిరుపతయ్యకు క్షమాపణ చెప్పి సమ్మతి పత్రం సంఘానికి రాసిచ్చి ఇంటికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథమ్,వెల్లుల ప్రకాష్ రావు, పి.హన్మంత్ రెడ్డి,కరుణ పాల్గొన్నారు.

## తెగిన కల్వర్టుల,చెరువుల మరమ్మత్తులు చేపట్టాలి
### - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య రాయికల్**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగి పోయిన కల్వర్టుల,చెరువుల మరమ్మత్తు లు చేపట్టాలనీ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో అధిక వర్షాలకు తెగిపోయిన ఉఖ్యల రోడ్,ఎగ్గల్ చెరువు కల్వర్టు, పశువుల బాటను ఆయన పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వాటి మరమ్మత్తులు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోపి రాజరెడ్డి,గుర్రం మహేందర్ గౌడ్,తంగెళ్ల రమేష్,జగదీశ్వర్ రెడ్డి,కృష్ణ మూర్తి,కార్యకర్తలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చంద్ర ప్రభవాహనంపై అనంత పద్మనాభ స్వామి

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని ఐలాపూర్ గ్రామంలో దాసరి నవరాత్రుల ను పురస్కరించుకుని మొదటి రోజు పురాతన అనంత పద్మనాభ స్వామి వారు చంద్ర ప్రభ వాహనంపై పురవీధుల గుండా భక్తులకు దర్శనం ఇచ్చారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మంగళహారలతో మహిలలు స్వాగతం పలికారు గ్రామ ప్రజలు స్వామివారిని దర్శనాన్ని తిలకించి పూనితుల నీతులు అయ్యారు ఆలయ ఆలయ అర్చకులు అనంత గిరిధర్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్నేహానికన్న మిన్న లోకాన లేదురా ...

**సూర్య మేడిపల్లి/ భీమారం**



స్నేహం యొక్క విలువలు నానాటికి తరిగిపోతున్న ఈ రోజులలో స్నేహం యొక్క గొప్పతనాన్ని, స్నేహితుల ఆప్యాయతల అనురాగాల గొప్ప మనుషులు ఇంకా ఉన్నారా అనుకుంటున్న ఈ రోజులలో అవును ఉన్నారు అని గుర్తు చేస్తున్నారు 1995–96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో చదువుకున్న విద్యార్థులు. ఒకరికొకరు తోడుగా ఉంటూ కలకాలం మరిచిపోని స్నేహితులుగా ఉండాలనుకున్నారు కలిసి చదువుకున్న జ్ఞాపకాలు, ఆడుకున్న తీపి గుర్తులు, మరచిపోక ముందే కానీ ఆ స్నేహితులలో ముగ్గురు స్నేహితులకు కాలం కాటేసి కాలం చూసిన కనిచూపులకు అకాల మరణం పొందారు అందే అరుణ్ మన్నెగూడెం, దొంతి సుదర్శన్ దేశాయిపేట్, అన్నం గంగాధర్ లింగంపేట్. తమ మధ్యన ఉంటూ తమ బాల్య స్మృతులను నెమరు వేసుకుంటూ ఆ స్నేహితుల జ్ఞాపకాలను తోటి స్నేహితులు మర్చిపోలేక వారి కుటుంబాలను హక్కుల చేర్చుకోవాలని అనుకున్నారు. ఆ మూడు కుటుంబాలు ఆర్థిక భారంతో పడుతున్న ఇబ్బందులను గ్రహించారు. వెంటనే ఆ కుటుంబాలను మంగళవారం రోజు కలిసి ఓదార్చి ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఇకపై మేమున్నామంటూ ధైర్యాన్ని నింపారు. స్నేహితులంటే జల్సాలు చేసుకోవడం కోసం, అవసరాలకు వాడుకోవడం వదిలివేయడం జరుగుతున్న ఈ రోజులలో స్నేహమేరా జీవితం, స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అని నిరూపించిన ఈ గొప్ప స్నేహిత బృందం గురించి మండలంలోని ప్రజలు గొప్పగా చెప్పుకుంటున్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సూర్య ధర్మపురి:**



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీ మణి కాంత కుమారి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.

## సిబ్బంది నియామకల్లో వేములకుర్తికి జెఎల్ఎంను నియమిస్తాం
### - జగిత్యాల ఎన్పిడిసియల్ ఎస్ ఈ సుదర్శనం

**సూర్య ఇబ్రహీంపట్నం**



విద్యుత్ సిబ్బంది నియామకల్లో వేములకుర్తికి జెఎల్ఎంను నియమిస్తామని జగిత్యాల ఎన్పి డిసియల్ ఎస్ ఈ సుదర్శనం అన్నారు. మంగళవారం విద్యుత్ సిబ్బంది కొరతతో గ్రామ పరిధిలో,సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో తీవ్రెక్కట్లు కలుగుతున్నాయని వేములకుర్తి గ్రామ రైతులు,నాయకులు ఎస్ఈ సుధర్శనంకు వినతిపత్రం సమర్పించారు. వేములకుర్తి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో బర్దిపూర్, మూలరాంపూర్, వేములకుర్తి గ్రామాలకు లైన్మెన్ కొలిపాక రాజు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తన కిందిస్థాయి సిబ్బంది లేక దాదాపు 5 సవత్సరాల కాలం అవుతోందని గ్రామాలలో ఇండస్ట్రియల్స్, రైతులు కోసం విద్యుత్ సేవలకోసం తీవ్ర ఇకట్లుపడుతున్నారని వేంటనే సిబ్బంది నియమాలను చెప్పటాలని కోరుతూ ఎస్ ఈ వినతి పత్రం ద్వారా కోరారు.ఈకార్యక్రమంలో మెట్ పల్లి డిఈ మధుసూదన్, ఎఇ సతిష్,నాయకులు రాధరవు దేవదాస్, గుమ్మల నరేష్, అరె రమేష్, గుడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి
## స్కాలర్ షిప్‌ల ధరఖాస్తుల గడువు తేదీ పొడిగింపు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఎస్సి విద్యార్థులు విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించుటకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుతున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి స్కాలర్ షిప్ ధరఖాస్తుల గడువు తేదీ నవంబర్ 19 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యు ఎస్ ఏ, యూకే, కెనడ, ఆస్ట్రేలియా, సింగపూర్, జర్మని, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చదవాలనుకునే ఎస్సి విద్యార్థులు నవంబర్ 19 లోపు www.telanganaepass. cgg.gov. వెబ్ సైట్ లో ఆన్ లైన్ స్కాలర్ షిప్ లకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న
## తెలంగాణ మాజీ డిప్యూటీ స్పీకర్ ,మాజీ ప్రభుత్వ విప్

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని మంగళవారం తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ తుల ఉమా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సతీమణి దీవెన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ పోచమల్ల ప్రవీణ్ కుమార్ మిట్టపల్లి దశరథం బిఆర్ఎస్ మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వృక్షార్చన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలలోని మినీ స్టేడియం మంగళవారం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నీరాల వెంకన్న ఆధ్వర్యంలో వృక్షార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ పదాధికారులు సభ్యులు మినీ స్టేడియం ప్రాంగణంలో మొక్కలు నాటారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నీరాల వెంకన్న మాట్లాడుతూ వృక్షార్చన అవసరం, ప్రాధాన్యతపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ చెట్లు మానవ జీవనానికి ఆక్సిజన్‌ను అందిస్తాయి, ఎండ తీవ్రతను తగ్గిస్తాయి, వాయు కాలుష్యాన్ని తగ్గిస్తాయి పర్యావరణ సమతౌల్యానికి అవి అత్యవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో ఎక్కువ మొక్కలు నాటాలని, తద్వారా రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన పచ్చని వాతావరణం అందించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్జో శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ఏ. మహేందర్ రావు, ఖజాంచి విఠల్, మహమ్మద్ రఫీ, సిపల్లి రవి, బెరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సజావుగా సాగేలా చూడాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వానాకాలం 2025 సీజన్ ధాన్యం కొనుగోలు సజావుగా సాగేందుకు వ్యవసాయ శాఖ పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకోవలసిన చర్యల గురించి వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సన్న రకపు వడ్లకు మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీని తగ్గించేందుకు రైతులు దశలవారీగా వరి కోతలు చేపట్టే విధంగా ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ వరి కోతలు క్రమ పద్ధతిన జరిగేలా చూడాలని, కోతల సమయంలో హార్వెస్టర్లు 18 కంటే ఎక్కువ ఆర్.పి.ఎం నడిచేలా చూడాలని తద్వారా కోతల సమయంలోనే తాలూ చేత వంటి పదార్థాలు ధాన్యం నుండి వేరే చేయవచ్చని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారికి ట్యాగ్ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ తగ్గించేందుకు రైతుకు టోకెన్లు ఇచ్చి క్రమ పద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా చూడాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఎండ బెట్టి టోకెన్ల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్డీవో రంగారావు, సిఐ ప్రవీణ్ కుమార్ మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సెల్ ఫోన్‌లు విడనాడి ఆటలను ఆడాలి

**-మంథని జే.ఎన్.టీ.యూ కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్**

**సూర్య సెంటినరీ కాలనీ**



విద్యార్థులుసెల్ ఫోన్‌లు విడనాడి ఆటలను ఆడాలని మంథని జే.ఎన్.టీ.యూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.బులుసు. విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, మై భారత్ పెద్దపల్లి జిల్లా రామగిరి ఫ్రెండ్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని జే.ఎన్.టీ.యూ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. రెండు రోజుల పాటు జరిగే పోటీలను ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలపై నిధులు వెచ్చిస్తుందని, ఇంజనీరింగ్ విద్యార్థులు ఏదైనా నవకల్పన చేస్తే డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు ఏదో ఒక క్రీడను అలవర్చు కోవాలన్నారు. కళాశాలలోను అన్ని రకాల క్రీడ వసతులను కల్పించామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలురకు వాలీబాల్, కబడ్డీ, షటిల్ బాడ్మింటన్, చెస్, 400 మీటర్ల రన్నింగ్, పాట్బుట్ బాలికలకు షటిల్ బాడ్మింటన్, చెస్ పోటీలు నిర్వహించారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్ పేరు పేరున పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మై భారత్ పెద్దపల్లి ఇంచార్జి మహేశ్, ఫిజికల్ డైరెక్టర్లు పింగళి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదం ఆరోగ్యానికి మేలు చేస్తుంది

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఆయుర్వేదం ఆరోగ్యానికి మేలు చేస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ అన్నారు. మంగళవారం ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎం.బి గార్డెన్, లో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, ఆయుష్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జి.ఎన్. అరుణ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయుర్వేద మెగా వైద్య శిబిరం ద్వారా దాదాపు 470 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వైద్య శిబిరం నందు కీళ్ల నొప్పులు దగ్గు జలుబు మలబద్ధకం ఆసిడిటీ, బిపి కిడ్నీ లో రాళ్లు వాత రోగులు జ్వరాలు ఆస్తమా దీర్ఘకాలిక వ్యాధులను చూడడం జరిగిందని అన్నారు. ఆయుర్వేద ప్రాముఖ్యత ,వివిధ రకాల మొక్కలు మూలికల గురించి వివరిస్తూ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, శరీరం పైన ఎలాంటి దుష్ప్రభావం చూపదని, ఆయుర్వేదం వైద్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ ఎస్ విద్యాసాగర్, వైద్యులు మహేష్, అమర్నాథ్, ప్రభాకర్,దివ్య, నిహారిక, మారుతి , శిరీష ఫార్మాసిస్టు లు ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో యూరియా పంపిణీ

**సూర్య ఎలిగేడు**



దూళికట్ట సుల్తాన్ పూర్,బుర్హాన్ మియాపేట గ్రామాల్లో మంగళవారం రైతులకు యూరియా పంపిణీ చేసినట్లు ఏవో ఎం. ఉమాపతి తెలిపారు. దూళికట్ట ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ నందు 450బస్తాల యూరియాను ఒక్కో రైతుకు రెండు చొప్పున, సుల్తాన్ పూర్ 340 బస్తాలు,బుర్హాన్ మియాపేట 225బస్తాల యూరియాను ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులు అవసరానికి అనుగుణంగా యూరియా తీసుకోవాలని సూచించారు.అలానే రైతు సోదరులు పంటలకు మేలు చేసే నానో యూరియా ప్లస్ ని యూరియాకు బదులు పిచికారి చేసి అత్యుత్తమ ఫలితాలను దిగుబడిని పొందవచ్చును. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, సీఈవో విక్రమ్, ఏ ఈ ఓ లు గణేష్,

## అయ్యప్ప స్వాములకు మహా అన్న ప్రసాదం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 01.**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మహా అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. సుమారు అయ్యప్ప స్వామి మాల ధరించిన 60 మంది భక్తులకు దీక్ష చేపట్టిన నుండి విరమణ చేసే వరకు ప్రతిరోజు మహా అన్నదాన ప్రసాదాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినట్లు సారయ్య గౌడ్ తెలిపారు.అయ్యప్ప స్వామి భక్తులు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ ను శాలువాతో సన్మానించారు. మంగళవారం అయ్యప్ప స్వాములకు మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మహా అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన ఆలయ నిర్మాణానికి 18 మెట్లలో భాగంగా ఒక మెట్టు ఖర్చు నిమిత్తం గతంలో ఒక లక్ష 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డిని అయ్యప్ప స్వాములు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచ్ లు పొన్నమనేని దేవేందర్ రావు, మాదాసి సతీష్, మాజీ ఎంపీటీసీ లు బంగారు లావణ్య రమేష్, పొట్యాల మొండయ్య, కొత్తూరు మొండయ్య, నాయకులు అరెల్లి రమేష్, జిన్నా రామచంద్రారెడ్డి, కూస సతీష్,ఎనగంటి రవి, సంపత్, సతీష్, రమేష్, మల్లారెడ్డి ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం పొందిన గుండేటి రాజేష్

**సూర్య యైటింక్లయిన్ కాలనీ.**



ఫిల్మ్ నగర్‌లో బ్లూ క్రాస్ హైదరాబాద్ లో 33వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో గత 28 సంవత్సరాల నుండి సామాజిక సేవా కార్యక్రమాలు మూగ జీవుల విషయంలో బాధ్యతగా సేవా చేస్తున్న రాజేష్‌ను ఉత్తమ సేవా అవార్డ్ పురస్కారం. అక్కినేని అమల నాగార్జున స్వయంగా రాజేష్ కు మెడల్స్ వేసి అభినందన పత్రం అందచేశారు సన్మానించారు. అక్కినేని అమల నాగార్జున మాట్లాడుతూ. అందరూ రాజేష్‌ను స్పూర్తిగా తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో అక్కినేని నాగార్జున రాజేశ్‌ను ప్రత్యేకగా అభినందించారు. రాజేశ్ మాట్లాడుతూ అక్కినేని అమలని ఆదర్శగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేస్తున్నా అని అన్నారు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి బ్లూ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## యూరియా లారీని అడ్డుకుని రాస్తారోకో చేసిన కోనరావుపేట రైతులు..

**పోలీసులు అడ్డుకున్న ఆగని రైతుల ఆందోళన**

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో మంగళవారం యూరియా లారీని కోనరావుపేట గ్రామ రైతులు అడ్డుకున్నారు. కరీంనగర్ నుండి జూలపల్లి సహకార సంఘం గోదాంకు 450 యూరియా బస్తాల లోడుతో వస్తున్న లారీని కోనరావుపేట గ్రామ రైతులు మా గ్రామానికి లారీ తరలించాలని ఆందోళన చేపట్టారు.పది రోజుల క్రితం సహకార సంఘంలో అరకొరగా మా గ్రామ రైతులకు కొద్దిమందికి రైతుకు రెండు బస్తాలు చొప్పున యూరియా ఇచ్చారని పది రోజులు గడుస్తున్న తమ గ్రామానికి ఒక్క యూరియా బస్తా అందలేదని లారీకి అడ్డంగా బయటాయించి ఆందోళన చేపట్టిన క్రమంలో రైతులు, పోలీసుల మధ్య కొంతసేపు వాగ్వాదం చోటు చేసుకున్నది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ పొలాలు పొట్టదశలో ఉన్నవని ఇప్పటికే చాలా ఆలస్యం జరిగిందని ఇప్పుడు యూరియా చల్లకుంటే దిగుబడి రాదని గ్రామాల వారీగా యూరియా లారీలు పంపిన మా ఒక్క గ్రామానికి ఎందుకు పంపడం లేదని వాగ్వివాదం పెట్టుకున్నారు. ప్రభుత్వం రైతుల బతుకులతో ఆడుకుంటుందని మండలంలోని అన్ని గ్రామాలకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. చివరికి సొసైటీ ఉద్యోగి కరుణాకర్ ఏవో ప్రత్యూషకు ఫోన్ చేయగా ఆమె ఆందోళన చేస్తున్న రైతులను శాంతింప చేసి 300 బస్తాలు కోనరావుపేటకు పంపించడానికి అంగీకరించగా ఆందోళన విరమించారు. అనంతరం కోనరావుపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఏవో ప్రత్యూష ప్రత్యక్ష పర్యవేక్షణలో రైతులకు యూరియా పంపిణీ చేశారు.కార్యక్రమంలో రైతులు కూసుకుంట్ల రవీందర్ రెడ్డి,కత్తెర్ల రాయమల్లు,సంకసానివెంకటరెడ్డి, నల్లగంగారెడ్డి,కూసుకుంట్ల లింగారెడ్డి, హన్మంతరెడ్డి,అంజయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గ మాత

**- భక్తుల ప్రత్యేక పూజలు, మహా అన్నప్రసాద ఏర్పాట్లు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మంగళవారం రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి గా దర్శనం ఇచ్చింది. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహక కమిటీ సభ్యులు దుర్గామాత మండపాల వద్ద మహా అన్న ప్రసాద కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అర్చక పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.



# మండలంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించిన రాజకీయ సన్యాసం చేస్తాం.. మీరు సిద్ధమా

**సూర్య ముత్తారం**

మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మించిన రాజకీయ సన్యాసం చేస్తాం మీరు మీరు సిద్ధమాని కాంగ్రెస్ నాయకులు సవాలు విసిరారు. ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చెల్కల జితేందర్ యాదవ్, గ్రామ శాఖ పోతారం అధ్యక్షులు నర మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో రెండు కోట్ల రూపాయలతో మచ్చుపేట గ్రామ శివారులోని పుణ్యక్షేత్రానికి సిసిరోడ్డు నిర్మాణం చేసింది వాస్తవం కదా అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో సుమారు 8 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను మోసం చేసి ఒక్కో క్వింటాలకు ఐదు నుంచి పది కిలోల ధాన్యాన్ని దోచుకున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిది కాదా అట్టి సొమ్ములు ఎక్కడికిపోయినవి అప్పటి మీ ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు మీ నాయకుల ఇండ్లకు చేరింది నిజం కాదా అని అన్నారు. మీకు



ఇందిరమ్మ ఇండ్ల గురించి మాట్లాడే అర్హత లేదు. మండలంలో గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతమంది నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎక్కడ కట్టారో... ఎవరికి ఇచ్చారో తెలపాలన్నారు. మీ ఇసుక మాఫియా, మీ ధన దాహానికి చిద్రమైన గంగపురి–ఓడేడు రోడ్డు ఏనాడైనా పట్టించుకున్నారా... అది మరల మా నాయకుడు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు 60 కోట్లతో దాన్ని పునర్ నిర్మిస్తున్నది వాస్తవం వాస్తవం అనేది గ్రహించాలన్నారు. గత వేసవి పంట కాలంలో ఎండిపోతున్న పంటలను చూడలేక 42 రోజులపాటు నిరవధికంగా పంటలకు నిరంధించి శ్రీధర్ బాబు కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ప్రభుత్వం ఏర్పాడి ఇంకా రెండు సంవత్సరాలు పూర్తికాకుండానే ఆరు గ్యారంటీలలో గృహ జ్యోతి కింద 500 కు వంటగ్యాస్, ప్రతి ఇంటికి విద్యుత్ బిల్లులు 200 యూనిట్ల వరకు ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు ఎక్కని మహిళా ఎవరైనా ఉన్నారా, రైతులకు రెండు లక్షల ఋణమాఫీ చేశామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మండలంలో ఒక్క ఇల్లు నిర్మించిన మేము రాజకీయ సన్యాసానికి సిద్ధం మీరు సిద్ధమా... అంటూ టిఆర్ఎస్ నాయకులకు సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలే అయినప్పటికీ మేము మూడు ఇండ్లైన ఇచ్చామని ఇంకా మూడేళ్ల సమయం ఉంది సంవత్సరానికి 40 చొప్పున మూడు సంవత్సరాల్లో మా నాయకుడు శ్రీధర్ బాబు 100 కు పైగా ఇండ్లు నిర్మిస్తాడని అన్నారు. యూరియా రాష్ట్ర ఆధీనంలో లేని విషయం కావాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి యూరియా ఉత్పత్తిని తగ్గించింది మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. సీబీఐ ఎంట్రీతో మీ నాయకుడికి, మీకు మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి లు బండ సమ్మయ్య, నెత్తెట్ల భారత లక్ష్మి కొమురయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ఈటెల పూజలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎంపీ ఈటెల రాజేందర్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు ఆయన మాట్లాడుతూ 9సంవత్సరాలుగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో అమ్మవారిని ప్రతిష్టించుకొని పూజలు నిర్వహించి సమాజమంతా చల్లగా ఉండాలన్న మీ స్ఫూర్తి తప్పకుండా నెరవేరాలని కోరుకుంటు న్నాను.ప్రపంచంలో ప్రకృతిని పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండు గ.మన దేశం స్త్రీలను పూజించే, గౌరవించే దేశం.నరేంద్ర మోడీ ప్రధానిగా వచ్చిన తర్వాత మన సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగలు, ఆలయాలు అన్నిటినీ గొప్పగా కాపాడుతున్నారు.వచ్చే కాలంలో ఈ దేశం ప్రపంచంలో ప్రశాంతమైన దేశంగా, గొప్పగా ఎదగే దేశంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో గౌతమ్ రెడ్డి, సంపత్ రావు, శ్రీరామ్ శ్యామ్, సురేందర్ రాజు, విక్రమ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంజనీ యూత్ శ్రీదేవి అమ్మవారికి ప్రత్యేకపూజలు

**సూర్య, వేములవాడ**



శ్రీ దేవీనవరాత్రులు సందర్భంగా వేములవాడ పంచముఖ హనుమాన్ ఆలయం వద్ద అంజనీ యూత్ ఆధ్వర్యంలో రెండోరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తుల దర్శనమిచ్చారు. మంగళవారం అమ్మవారికి అభిషేకములు, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆశిరెడ్డి పల్లెలో పోషణ మాసం

**సూర్య చందుర్తి.**



చందుర్తి మండలం ఆశి రెడ్డి పల్లె గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం మంగళవారం జరిగింది ఈ సందర్భంగా సిడిపిఓ సౌందర్య గ్రామంలోని తల్లులకు,కుషర బాలికలకు పోషకాహారం,విదేశీ బొమ్మలు,అంగన్వాడి విద్య,మంచి పౌష్టికాహారం తయారుపైన తల్లులకు అవగాహన కల్పించారు.అలాగే అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ టి శంకరమ్మ, తల్లులు అంగన్వాడి టీచర్లు మంగ మంగాదేవి పాల్గొన్నారు.

## సనాతన ధర్మ రక్షకుడు బండి సంజయ్ కుమార్

**- ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి**

**సూర్య కరీంనగర్**



సనాతన ధర్మాన్ని నిలబెట్టడానికికేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని, సనాతన ధర్మ రక్షకులుగా బండి సంజయ్ చరిత్రలో నిలిచిపోతారని ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి అన్నారు. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో మంగళవారం రోజున హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి వేలాదిగా తరలివచ్చిన మహిళలకు సౌందర్య లహరి, కనకధారాస్తోత్రాలతో పాటు వివిధ దేవతా స్తోత్రాలు పారాయణం చేస్తూ సవివరంగా అర్థమయ్యే రీతిలో భక్తులకు వివరించారు. అలాగే ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాన్ని కాపాడడానికి సైనికులు, దేశభక్తులు ఎంత కష్టపడుతున్నారో అలాగే సనాతన ధర్మాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరు కష్టపడాలని తెలిపారు. రాజకీయాలే ముఖ్యమని భావించకుండా ధర్మాన్ని నిలబెట్టడానికి కార్పొరేటర్ నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన కూడా ధర్మాన్ని బండి సంజయ్ విడిచిపెట్టలేదని, ధర్మ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషికి అమ్మవార్ల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఇక్కడ శ్రీ మహాశక్తి దేవాలయాన్ని నిర్మించి ధర్మ రక్షణ కోసం బండి సంజయ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నేడు ఈ దేవాలయాన్ని దర్శించడానికి ఎన్నో వేలమంది వస్తున్నారని, అమ్మవారి దీక్షను ఎంతో మంది చేపట్టడం, వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు.

## సీనియర్ జర్నలిస్టుకు అవార్డు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల ఆంధ్రప్రభ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్ కు మదర్ థెరిస్సా అవార్డును తెలంగాణ సాంస్కృతిక, వసుంధర విజ్ఞాన వికాస మండలి గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేతుల మీదుగా హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఈ అవార్డును అందజేయడం జరిగింది. జబ్బర్ ఖాన్ గత 33 సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో వార్తలు రాస్తూ లైన్స్ క్లబ్ సభ్యునిగా ఉంటూ పేద ప్రజలకు చేయూతనివ్వడం జరుగుతుంది. అలాగే గుండారం గ్రామంలో ఎవరికైనా ఆపద వస్తే నేనున్నాను అంటూ వారికి తమ వంతుగా సహాయం చేయడం జరుగుతుంది. కులమతాలకు అతీతంగా వివిధ కార్యక్రమాలను చేపట్టడంతో ఆయనను వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి, అధ్యక్షుడు చదువు వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కటుకూరి శంకర్ లు ఈ అవార్డుకు ఎంపిక చేసి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ తెలుగు సాహిత్య అకాడమీ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి చేతిలో మీదుగా అవార్డును అందజేయడం జరిగింది.

## మెగా ఆయుర్వేద క్యాంపు

**సూర్య సిరిసిల్ల టౌన్**

ధన్వంతరి జన్మదిన సందర్భంగా పదవ జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని సిరిసిల్లాలో ఆయుర్వేద మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో ధన్వంతరి పుట్టినరోజు సందర్భంగా పదవ జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని ఆయుర్వేద మెగా క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇట్టి క్యాంపులో ప్రజలకు ఉన్న ఆరోగ్య సమస్యలకు మందుల పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారి డాక్టర్ శశి ప్రభ,ఆయుర్వేద క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ కళ్యాణ,డాక్టర్ లు స్వరూప, స్వాతి,శ్వేతా,డిపిఎమ్ఓ తిరుపతి,డాక్టర్ బాల కుమారి ,ప్రవీణ్,లావణ్య,ఎస్ఎన్ఓస్ సరోజ, శారద,సిరిసిల్ల యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బి శ్రీనివాస్,టి స్వప్న,వేములవాడ డిస్పెన్సరీ యోగా శిక్షకులు వై.కృష్ణ,రిషిక, నిజాంబాద్ డిస్పెన్సరీ అశోక్,పుష్పలత,బొప్పాపూ ర్ డిస్పెన్సరీ శ్రీకాంత్,శిరీష,యోగ శిక్షకులు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్,మాజీ కౌన్సిలర్ గంట్యాల శ్రీనివాస్,కుసుమ రామయ్య ప్రధానోపాధ్యాయులు మోతిలాల్,ఎన్జీవో అధ్యక్షులు చింతొజి భాస్కర్,ఆశా వర్కర్స్,ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సకల జగత్తుకు మూలం,త్రిమూర్తులకు శక్తి ప్రదాత, సకలాబిష్ఠ ప్రధాయిని అయిన దేవి నవరాత్రి ఉత్సవాలు సిరిసిల్ల పట్టణంలో ఘనంగా జరుగుతున్నాయి.మహిళలు భారీగా తరలి వచ్చి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పిస్తున్నారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సిరిసిల్ల వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి.సిరిసిల్ల పట్టణంలోని పలు దేవి మండపాల వద్ద మహిళలు భారీగా తరలివచ్చి అమ్మవారికి ఓడి బియ్యం,కట్నా కానుకలు సమర్పించుకుంటున్నారు.యజ్ఞాలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. దేవీ మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు కలకత్తా డెకరేషన్ లతో రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మంగళవారం ఉదయం నుంచి మహిళలు భారీగా తరలివచ్చి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు

## గురుకులాల కాంట్రాక్టర్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ గురుకులాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసే కాంట్రాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా కంసాల మల్లేశం,అధ్యక్షులుగా బూర యాదగిరి ఎన్నికయ్యారు.తెలంగాణ గురుకులాల కాంట్రాక్టర్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా కంసాల మల్లేశం,అధ్యక్షులుగా బూర యాదగిరి, ఉపాధ్యక్షు లుగా జలగం శ్రీనివాసరావు, కందుకూరి హరీష్, ప్రధాన కార్యదర్శిగా సుల్తాన్ ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా దొంతుల బాలరాజు, కోశాధికారిగా పసుల దేవయ్య,కార్యవర్గ సభ్యులు గా బండారి వెంకటేశం,మార్గం రమణ,ప్యారం రాజేశం,ఆనందం,పశువుల బాలరాజు,సలహాదారు లుగా భూక్య గజన్ లాల్‌లను ఎన్నుకున్నారు.

## మా నీటి సమస్యను తీర్చండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పెద్దూర్ డబుల్ బెడ్ రూమ్ నీటి సమస్యను తీర్చాలంటూ కాలనీ వాసులు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ నీళ్లు లేక ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని నీటి సమస్యను తీర్చమని అనేకమార్లు మున్సిపల్ అధికారుల వద్దకు,ప్రజా ప్రతినిధులకు,జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్న నీటి సమస్య తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దయచేసి మా నీటి సమస్యను శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రచ్చ రాహుల్ ,ఎస్.కె నజీర్,ప్రధాన కార్యదర్శి భూక్య సురేష్ నాయక్,కోశాధికారి మంచికట్ల మల్లికార్జున్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణకు ఎత్తిపోత- 3.25 టిఎంసి లు.

**సూర్య ఇల్లంతకుంట.**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి ఒక పంపు ద్వారా నీటి ఎత్తిపోత కొనసాగుతుంది.3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్ లో 3.25 ల టిఎంసిల నీరుంది. మిడ్ మానేరు నుండి 3200ల క్యూసెక్కుల నీటిని అన్నపూర్ణ కు ఎత్తిపోయగా,ఎగువ వున్న రంగనాయక కు 3300 క్యూ సెక్కుల నీటిని అధికారులు వదులుతున్నారు.

# నాథ్ సంకేత్ బీజీ2 పత్తి రకంతో అధిక దిగుబడి

- డిఆర్ఎం.నాంపల్లి తిరుపతి

సూర్య కరీంనగర్

నాథ్ సంకేత్ బీజీ2 పత్తి రకంతో అధిక దిగుబడి రావడంతో రైతులు ఆర్థికంగా లాభపడతారని నాథ్ బయో జీన్స్( ఇండియా ) ప్రై. లిమిటెడ్. డిఆర్ఎం నాంపల్లి తిరుపతి అన్నారు.కొత్తపల్లి (హవేలి) గ్రామంలోని కంచ భూమేష్ రైతు పత్తి చేనులో మెగాఫిల్డ్ డే ప్రదర్శన నాథ్ బయో – జీన్స్ (ఇండియా)లి. కంపని వారు మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి నాంపల్లి తిరుపతి,దుర్గాదేవి ట్రేడర్స్ తరఫున సురేష్ బాబు సంకేత్ పత్తి సాగు చేసిన రైతు కంచ భూమేష్ ను శాలువాతో సన్మానించి కంపెనీ తరఫున కానుక అందించారు. ప్రదర్శన లో పాల్గొన్న రైతులు అడిగిన పలు సందేహాలకు కంపెనీ డిఆర్ఎం నాంపల్లి తిరుపతి సమగ్ర



వివరణ ఇస్తూ రైతుల సందేహాలకు బదులు ఇచ్చారు.ప్రస్తుత సీజన్ లో రైతుకు నాథ్ సంకేత్ రకం విత్తనాలు వరదాయకమని,ఈ రకం విత్తనాలు మిగితా కంపెనీ విత్తనాలకంటే అధిక దిగిబడిని ఇవ్వడమేకాక, ఎక్కువగా చీడపీడలు పంటకు ఆశించవని,రసం పీల్చే పురుగులు పట్టదని,అంతే కాకుండా ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మెట్ట వాతావరణంలో కూడా తట్టుకొని చక్కటి దిగుబడి వస్తుందని,ఇది త్వరగా కాపుకి రావటం వలన గులాబి రంగు పురుగు బెదడ నుంచి తప్పించు కొని రైతులకు మేలు కలిగిస్తుంది.ఈ రకం పత్తి రసం పీల్చు పురుగులను సమర్ధవంతముగా ఎదుర్కోవడం వలన రైతులకు పురుగుమందుల ఖర్చు కూడా చాలా తక్కువ అని తెలిపారు. మండలంలోని కొత్తపల్లి,రెడ్డి రామయ్య పల్లె, రాణీపూర్, కొక్కెరకుంట గ్రామాల రైతులు సుమారు 250 మంది క్షేత్ర సందర్శన చేసి సంతృప్తి వ్యక్తం చేసి వచ్చే సీజన్ సంకేత్ పత్తి సాగు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు,రైతులు, కంపెనీ ఎన్.ఎఫ్.ఏలు మహేందర్,జీవన్ పాల్గొన్నారు.

## బతుకమ్మ నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

- కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

సూర్య కరీంనగర్



బతుకమ్మ నిమజ్జనానికి పాయింట్ల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కమీష నర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయానికి ప్రతిక అయిన బతుకమ్మ పండగ ఉత్సవాల నేపథ్యంలో మంగళవారం రోజు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పారిశుధ్య అధికారులతో కలిసి పలు బతుకమ్మ పాయింట్లను సందర్శించారు. మానేరు డ్యాం పరివాహక ప్రాంతంలోని గౌతమీనగర్, లేక్ పోలీస్ స్టేషన్, సీఎం పాయింట్, మార్కండేయ కాలనీ పాయింట్, అస్నాపూర్, బతుకమ్మ కాలనీ పాయింట్లలో సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. నిమజ్జనం ఏర్పాట్ల పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి బతుకమ్మ నిమజ్జనం పాయింట్ వద్ద చదును చేయ డం తో పాటు చక్కటి లైటింగ్ సిస్టమ్, త్రాగు నీటి సౌకర్యం కల్పించాల న్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. భారీ కేడింగ్ ఏర్పాటు చేయడంతో పాటు పకడ్బ ందీగా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనంలో మంటలు

- మంటలు ఆర్పిన ఫైర్ సిబ్బంది

సూర్య కరీంనగర్ టౌన్



కరీంనగర్ కేబుల్ బ్రిడ్జ్ బటర్‌ఫ్లై జంక్షన్ వద్ద సంబర్ మంగళ వారం ఒక వాహనంలో డీజిల్ జనరేటర్ అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో, వారు సకాలంలో స్పందించి మంట లను అదుపులోకి తెచ్చారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అగ్నిమాపక చర్యల్లో ఫైర్ ఆఫీసర్ రాజ్ కుమార్, మహే oదర్, లక్ష్మారెడ్డి, అనిల్, ప్రసాద్ పాల్గొన్నారు.

## నల్లటి మబ్బులతో.....ఆహ్లాదకరమైన వాతావరణం

సూర్య, వీణవంక



వీణవంక మండలంలో మంగళ వారం సాయంత్రం నల్లటి మబ్బు లు ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తూ ఆనందాన్ని కలిగించాయి. ఘట్టంగా మబ్బులు పట్టి స్వల్పంగా ఉరుములు, మెరుపులు రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం వరకు ఉష్ణోగ్రతలు నమో దు కావడంతో ప్రజలు ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. వాతావరణం ఆహ్లాదకరంగా మారడంతో ప్రజలు ఉక్కపోత నుండి ఉపశమనం పొందా రు. ఈ ఆహ్లాదకరమైన దృశ్యాన్ని వీణవంక రిపోర్టర్ రజాక్ తన చరవాణిలో బంధించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

సూర్య కరీంనగర్ టౌన్



కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, 45వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మొహమ్మద్ అజీమ్ పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ "ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కుటుం బాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ప్రాణాధారంగా మారుతోంది. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుంది. నా వంతుగా ప్రజల సమస్యలు ప్రభుత్వ దాకా చేరేలా కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

సూర్య కరీంనగర్



హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ కరీంన గర్ జిల్లా ప్రెసిడెంట్ చందా లక్ష్మీనారా యణ ఆధ్వర్యంలో Fortune Medi care Hospital వారి సహకా రంతో 29వ డివిజన్ లో గుండె స్కానిం గ్.బీపీ. ఈసీజి.షుగర్ పరీక్షలతో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ప్రారంభించారు . ఈ ఉచిత వైద్యశిబిరం సాయంత్రం 4 గం.ల వరకు కొనసాగింది.దాదాపు 850 మంది పేషంట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థిని పురుమల్ల శ్రీనివాస్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుగ్గిళ్ల రమేశ్. మాజీ కార్పొరేటర్ కోల సంపత్ రెడ్డి.కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమా ర్,చింతల కిషన్ పటేల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాచమల్ల భద్రయ్య ముక్క సుధాకర్ పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయంలో సారథి పోర్టల్ ప్రారంభం


సూర్య తిమ్మాపూర్



ప్రభుత్వం ప్రవేశపెట్టిన సారధి పోర్టల్ సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ సూచించారు.మంగళవారం తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయంలో సారధి పోర్టల్ సేవలు ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా పోర్టల్ ద్వారా పొందిన మొట్టమొదటి లర్నింగ్ లైసెన్సు రాహుల్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, లర్నింగ్, పర్మినెంట్, ఇతర లైసెన్సులకు సంబంధించిన స్లాట్ బుకింగ్, చిరునామా మార్పులు వంటి సేవలు ఇకపై సారధి పోర్టల్ ద్వారా సులభంగా పొందవచ్చని తెలిపారు. ఇకపై ఎటు వంటి NOC అవసరం లేకుండానే ఇతర రాష్ట్రాల లైసెన్సుదారులు కూడా ఈ సేవలను పొందవచ్చని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఎంవిఐ రవికుమార్, ఆర్టీఏ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ రోజు శ్రీ గాయత్రి అవతారంలో అమ్మవారు

సూర్య కరీంనగర్



శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగం గా మహాశక్తి దేవాలయంలో రెండవ రోజు మంగళవారం శ్రీ మహాదుర్గ అమ్మవారు శ్రీ గాయత్రి అవతారంలో, పసుపు కొమ్ముల అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారు, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేశారు.

## ఐడిఎస్ఎంటి పనులు వేగవంతం చేయండి

- పార్కింగ్ స్థలం లేక వాహనదారులకు ఇబ్బందులు
- పనులు పరిశీలించిన సుడా చైర్మన్

సూర్య కరీంనగర్



ఐడిఎస్ఎంటి పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదేశించారు.వివిధ పనుల పై టవర్ సర్కిల్ పరిసర ప్రాంతాలకు వచ్చేవారికి పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందుకే పనులు వేగవంతం చేయాలని నరేందర్ రెడ్డి కోరారు. కాంప్లెక్స్ షట్టర్స్ కూడా వెంటనే అందుబాటులోకి తీసుకురా వాలని నెల రోజులలో అన్ని పనులు పూర్తి చేయాలని నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఈ రాజేంద్ర ప్రసాద్,ఎఈ సతీష్, కాంట్రాక్టర్ శ్రీనివాస్,అజ్మల్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరీ అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

సూర్య కరీంనగర్



కరీంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత శ్రీదుర్గాభవానీ ఆల యంలో దుర్గాభవానీ శరన్నవరాత్రు లు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రులలో రెండవ రోజైన మంగళవారం దుర్గాభవానీ అమ్మవారు మహేశ్వరీ అలంకరణలో నంది వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. చతుష్షష్ఠ్య పచార పూజ, చండీహోమం కన్యాసువాసినీ పూజలు జరిగాయి, భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారె పెట్టి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. చండీహోమం నిర్వహించి అమ్మవారికి గంగా హార తులిచ్చారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటీ బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, అన్నప్రసాద ట్రస్టు బాధ్యులు రాచమల్ల ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్, తొడుపునూరి వేణుగోపాల్, పడకంటి వినోద్, చీకటిమల్ల అశోక్‌కుమార్, అంజనేయులు భక్తులు పాల్గొన్నారు.

## కబడ్డీలో సత్తా చాటిన తిమ్మాపూర్ క్రీడాకారులు

సూర్య తిమ్మాపూర్



కరీంనగర్ రేకుర్తిలో గల డిఫెన్స్ అకాడమీలో నిర్వహించినటువంటి కరీంనగర్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో తిమ్మాపూర్ మండలానికి చెందిన బాలురు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే బాలికలు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. క్రీడాకారుల్ని మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ వి శ్రీనివాస్, కార్యదర్శి లాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సంపత్ రావు, పేట ప్రెసిడెంట్ బాబు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ,శ్రీలక్ష్మి, కుమార్, వసంత, దివ్య ,సందీప్, తిరుపతి పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలు వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా కరీంనగర్ రామ్ నగర్ లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించారు. రోగులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రదర్శనలో ఉంచిన ఆయుర్వేద ఔషధాలను, పలు రకాల ఆయుర్వేద మొక్కలను పరిశీలించారు. ఇక్కడ యోగా కేంద్రంలో యోగాసనాలను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆసుపత్రిని సందర్శించి పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ సహా ప్రభుత్వం నుంచి లభించే ఉచిత వైద్య సేవలు, ఔషధాల వివరాలు తెలియజేయాలని ఆదేశించారు.



ఆయుష్ డిపార్ట్మెంట్ నుండి అందజేస్తున్న సేవలను వివరంగా రోగులకు తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గర్భిణీలకు సాధారణ ప్రసవానికి మేలు చేసే యోగాసనాలను గురించి తెలియజేయాలన్నారు. ఆస్పత్రి ఆవరణను సుభ్రం చేసి మొక్కలు నాటాలని అన్నారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది పాల్గొనగా అందరికి డయాబెటిస్, బీపీ పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేసారు. ఈ వైద్యశిబిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. వెంకటరమణ, జిల్లా ఆయుష్ ఇంచార్జి డా.యాసబ్ సుల్తానా, క్యాంప్ ఇంచార్జి డా.నీరజ, డి.పి.ఎం ప్రవనకుమార్, హోమియోపతి సీనియర్ వైద్యులు డా. శేఖర్, డా.శ్రావణి, ఆయుర్వేద వైద్యులు ప్రేమ్ సాగర్, వెంకటేశ్వర్లు., శ్రీదేవి, రవీందర్ , సరోజ. ఫార్మసిస్టులు విజేందర్, రాజేశ్వర్, మునీర్, అనిల్, రమేశ్, గీతాంజలి, సిబ్బంది,యోగా శిక్షకులు,తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో బాల సదన్, శిశు గృహ సందర్శన

**సూర్య కరీంనగర్**




జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాల సదన్, శిశుగృహాలను సందర్శించారు. చిన్నారులతో ముచ్చటిస్తూ కష్టపడి చదువుకుని ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు. శిశు గృహాలలోని వంట,ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు. పిల్లలు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, శిశు గృహాలోని పిల్లల యొక్క ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సందర్భంగా పిల్లలకి పండ్లను పంపిణీ చేశారు. ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా ఆదేశించారు. ఉద్యోగ కొరత ఉన్నట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి తో పాటు లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ , శిశు గృహ, బాల సదన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయండి

## - కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలను పటిష్టంగా అమలు చేయడంలో ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతూ, ట్రాఫిక్ పోలీసులు ఒక కొత్త వాట్సాప్ నంబర్‌ను ప్రారంభించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించినట్లు గమనిస్తే, వాటిని ఫోటో తీసి 9381919112 నంబర్‌కు పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలు ఎలాంటి ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చు?

- రాంగ్ రూట్‌లో ప్రయాణించడం: వాహనాలను సరైన మార్గంలో కాకుండా వ్యతిరేక దిశలో నడపడం.
- త్రిపుల్ రైడింగ్: ఒక ద్విచక్ర వాహనంపై ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రయాణించడం.
- రోడ్డుపై అడ్డంగా పార్క్ చేయడం: ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేలా వాహనాలను రోడ్డుపై నిలుపడం. పైన పేర్కొన్న ఉల్లంఘనలను గమనించిన ప్రజలు, టైమ్ స్టాంప్ కెమెరాతో ఫోటో తీసి, వెంటనే 9381919112 నంబర్‌కు పంపవచ్చు.ఈ చొరవ ద్వారా, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను తగ్గించి, కరీంనగర్ నగరంలో ట్రాఫిక్‌ను మరింత సురక్షితంగా, క్రమబద్ధంగా ఉంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సహకరించి, సురక్షితమైన ప్రయాణానికి తోడ్పడాలని ట్రాఫిక్ పోలీసులు కోరుతున్నారు.

# నివాస గృహాలు లేకుండా ఉన్న హౌజ్ నెంబర్లు తొలగించాలి

## - కమిషనర్ ప్రపూల్ దేశాయ్

**సూర్య కరీంనగర్**




నివాస గృహాలు లేకుండా ఉన్న హౌజ్ నెంబర్లను గుర్తించి వెంటనే తొలగించాలని నగర కమిషనర్ ప్రపూల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ సమావేశ మందిరంలో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, రెసిడెన్షియల్ ప్రాపర్టీల్లో వ్యాపారాలు, అండర్ అసెస్మెంట్, పన్ను బకాయిలు తదితర అంశాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. బాకాయి పన్నులు చెల్లించని వారికి నోటీసులు జారీ చేసి అవసరమైతే నల్లా కనెక్షన్లు తొలగించాలన్నారు. వార్డు కార్యాలయాలు సమర్థవంతంగా పని చేసి, ఆస్తిపన్ను లక్ష్యాలను వేగంగా సాధించాలని కమిషనర్ స్పష్టం చేశారు.

# జనగామలో గొర్రెల దొంగతనం

## - చాకచక్యంగా దొంగల పట్టివేత

**సూర్య శంకరపట్నం**



జనగామ లో గొర్రెలు దొంగతనం జరగడంతో అక్కడి పోలీసులు విచారణ కొనసాగించి, కేశవపట్నం పోలీసుల సహకారంతో మంగళవారం మొలంగూర్ శివారులో చాకచక్యంగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు జనగామ ఎస్ఐ యాదయ్య తెలిపారు. మంగళవారం కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి, జనగామ ఎస్ఐ యాదయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జనగామలో చోరీకి గురైన గొర్రెలు మొలంగూర్ శివారులో పట్టుబడ్డారు. విచారణ చేయగా కేశవపట్నం గ్రామానికి చెందిన కొంత మంది గొర్రెలను దొంగిలించినట్లు పోలీసు విచారణలో వెల్లడైనట్లు జనగామ ఎస్ఐ యాదయ్య తెలిపారు.

# గుండె పోటుతో మృతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్దకల్వల గ్రామానికి చెందిన కోట సమ్మయ్య (54) మంగళవారం గుండె పోటు తో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఛాతీలో నొప్పిగా ఉందని సమ్మయ్య తెలపడం తో పెద్దపల్లి ఆసుపత్రికి తరలించేందుకు సిద్ధం కాగా మృతి చెందినట్లు తెలిపారు. సమ్మయ్య కు భార్య లక్ష్మీ తో పాటు కొడుకు కార్తీక్ ఉన్నారు.




# అనాధ బాలల పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఈటల

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంటలో బాలవికాస స్వచంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అనాధ పిల్లల పుట్టినరోజు వేడుకల్లో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ.. పేదవారికి అండగా ఉండాలని బాలవికాస కృషి చేస్తుందని అభినందించారు నిన్ననే ఎంగిలిపూల బతుకమ్మ పండుగ ప్రారంభం అయ్యింది. అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు. ఇప్పుడే అమ్మవారిని దర్శించుకుని వచ్చిన. మనం ఎక్కువ పూజించుకొనేది అమ్మవార్లనే. మన దేశ సంప్రదాయంలోనే మహిళలను పూజించుకునే గొప్పతనం ఉంది. అన్ని పండుగల్లో కొలిచేది మహిళలనే. ఇప్పుడు మహిళల పండుగ జరుగుతోంది. స్త్రీలు పట్టించుకున్న ఇల్లు మాత్రమే గొప్పగా ఉంటుంది.భర్త చనిపోతే పిల్లలను సర్వస్వంగా భావించి ఆడవారు పెళ్లి చేసుకోకుండా ఉంటారు తప్ప మగవారు ఉండలేరు. స్త్రీకి తొక్కుడు బండకు ఉన్నంత ఓపిక ఉంటుంది అంటారు. ఆడపిల్ల అమ్మగారి ఇంటికి వస్తే ఎలా ఉంటుందో.. నేను హుజూరాబాద్ కి వస్తే అలా ఉంటుంది. ధర్మం న్యాయం శాశ్వతం.మంచి చెడు తర్కించే సత్తా ప్రజలకు ఉంది అని నమ్మే వాడిని నేను.. నిరంతరం ప్రజలమధ్యే ఉంటున్న. ఎక్కడ ఉన్నా నా యావ ధ్యాస ఏంటో మీ అందరికీ తెలుసు. హైడ్రా ఇళ్లు కూలగొడితే వారి బాధకు, కార్చిన కన్నీళ్లకు పరిష్కారం చూపాలని మీరు ఇచ్చిన స్ఫూర్తితో కొట్లాడుతున్న. బాలవికాస ఎలా పేదలకోసం పని చేస్తుందో.. నేను కూడా ఉన్నంత కాలం పేదల కోసం పనిచేస్తా అని హామీ ఇస్తున్నా అని ఈటెల రాజేందర్ అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# హెపటైటిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య కరీంనగర్**

నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాం (NVHCP)లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బందికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రెండు రోజులపాటు హెపటైటిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెపటైటిస్ బి సోకిన రోగులకు సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్ వంటి సమస్యలను తగ్గించేందుకు వారికి జీవితాంతం లేదా దీర్ఘకాలం చికిత్స అవసరం అవుతుంది. అయితే హైపటైటిస్ వ్యాధిగ్రస్తుల నుండి వైద్యులు, సిబ్బందికి వ్యాధి సోకే అవకాశం ఉన్నందున హెపటైటిస్ ప్రబలకుండా ముందు జాగ్రత్తగా ఈ వ్యాక్సినేషన్ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది.ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో పని చేస్తున్న లేదా శిక్షణ పొందుతున్న వారికి ఈ వ్యాక్సినేషన్ చేశారు. ఇందు లో భాగంగా కరీంనగర్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఇతర ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న వైద్యులు, నర్సులు, నర్సింగ్ అసిస్టెంట్లు, వైద్య సహాయకులు, సాంకేతిక నిపుణులు, అత్యవసర వైద్య సేవల సిబ్బంది, దంత వైద్యులు, సిబ్బంది, ఫార్మాసిస్టులు, ప్రయోగశాల సిబ్బంది, శవపరీక్ష సిబ్బంది, వైద్య, పారామెడికల్ విద్యార్థులు, హౌస్ కీపింగ్, లాండ్రీ, భద్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఉన్న వ్యక్తులకు ఈ వ్యాక్సినేషన్ పూర్తి చేశారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సోమ, మంగళవారాల్లో వ్యాక్సినేషన్ విజయవంతంగా జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యాక్సినేషన్ పరిశీలించారు.



# హుజురాబాద్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు

**- డిసిహెచ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ప్రాంతంలోని పేద ప్రజలకు హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ కమ్యూనికేబుల్ హెల్త్ సర్వీస్ డాక్టర్ ఎల్. కృష్ణ ప్రసాద్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు అందే వైద్య చికిత్స లపై ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎన్. నారాయణ రెడ్డి తో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో 23,761 రక్త పరీక్షలు నిర్వహించినట్లు, ఆగస్టు నెలలో 109 లాప్ పరీక్షలు, 13,510 మంది అవుట్ పేషెంట్ లకు చికిత్సలు జరిపామని, 1,083 మంది ఇన్ పేషెంట్లుగా చేర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రిలో 106 మందికి మేజర్ శస్త్ర చికిత్సలు, 334 మందికి మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. 13 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, 103 మందికి ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు జరిగినట్లు ఆయన తెలిపారు. ఇంతే కాకుండా 423 మంది గర్భిణీ స్త్రీలకు అల్ట్రా సౌండ్ స్కానింగ్ లు, 964 మందికి ఎక్స్ రే లు తీసినట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రిలో పని చేస్తున్న వైద్యుల సహకారంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మరిన్ని సౌకర్యాలను కల్పించడానికి అన్ని రకాల చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను కలుసుకోవడానికి వచ్చే బంధువులు, వైద్యులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను సందర్శన వేళలను ఏర్పాటు చేసినట్లు ఆ సమయంలోనే వారు రావాలని సూచించారు. ఇంతే కాకుండా కార్పొరేట్ ఆసుపత్రులలో జరిగే వైద్య చికిత్సలను హుజురాబాద్ ఆసుపత్రిలో లభిస్తున్నట్లు, పేద ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. త్వరలోనే ఆసుపత్రికి స్కానింగ్ మిషన్ రానుందని, దీనికి తోడు మరిన్ని మెరుగైన చికిత్సలు జరుపుతామని, ఈ ప్రాంత ప్రజలు ఆసుపత్రిలో అందించే వైద్య సేవలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సమీక్షలో కరీంనగర్ వైద్య విధాన పరిషత్ ఏవో అహ్మద్, ఏడి నజీముల్లా, డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 26న చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 26వ తేది శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని రజక సంఘం రాష్ట్ర నాయకులు కొలిపాక సారయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పూర్వం రజాకారులు, భూస్వాములు చేస్తున్న ఆగడాలను మహిళ అయినప్పటికి ధైర్యంతో ఐలమ్మ అడ్డుకుందని అన్నారు. ఐలమ్మ చూపిన ధైర్యాన్ని, పోరాట ప్రతిమను నేటి మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు, అధిక సంఖ్యలో మేధావులు, బిసి కులాల ప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రజక సంఘం నాయకులు కొలిపాక శంకర్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిమ్మటూరి సాయికృష్ణ, మండల అధ్యక్షులు సుంకరి రాజమౌళి, కొలిపాక శ్రీనివాస్, గోపు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరు పట్ల ప్రణవ్ బాబుకు పాలాభిషేకం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవాలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించడం పట్ల మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఫ్లెక్సీ కి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయ కమిటి చైర్మన్ కొలిపాక శంకర్ మాట్లాడుతూ హుజురాబాద్ చరిత్రలోనే హనుమాన్ దేవాలయానికి ప్రభుత్వం తరఫున నిధులు మొదటిసారిగా మంజూరయ్యాయని అన్నారు. ఆలయ అభివృద్ధికి 20 లక్షలు ఎస్.డి.ఎఫ్ నిధులు నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు మంజూరు చేయడం సంతోషదాయకం అని అన్నారు. ప్రణవ్ నాయకత్వంలో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి వైస్ చైర్మన్ బల్లు పున్నం చందర్, కాజీపేట శ్రీనివాస్, మేకల తిరుపతి, సొల్లు బాబు, కొలిపాక సారయ్య, కొల్లూరి కిరణ్, దశరథం, నేరెళ్ల మహేందర్ గౌడ్, ఆలేటి సుశీల, కన్నబోయిన మహేందర్, డైరెక్టర్లు మాచర్ల నరేష్ గౌడ్, గాలిబు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఈటల పరామర్శ

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట ప్రాంతంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఎంపీ ఈటెల రాజేందర్ పరామర్శించారు జమ్మికుంట పట్టణంలో మాజీ కౌన్సిలర్ దిడ్డి శ్రీదేవి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఈటల పరామర్శించారు జగ్గయ్య పల్లి గ్రామంలో నిమ్మల సతీష్ అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఆయన వెంట మాజీ జెడ్పిటిసి శ్రీ రామ్ శామ్ తో పాటు పలువురు బిజెపి నాయకులు ఉన్నారు.





## నూతన పాలకవర్గం ఎన్నిక

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో రజక సంఘం నూతన పాలకవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ముఖ్య సలహాదారు దండు కొమురయ్య తెలిపారు. ఈ పాలకవర్గ ఎన్నికలో అధ్యక్షుడిగా నాంపల్లి శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా దండు సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా నేరెళ్ల సంతోష్, కోశాధికారిగా తాడిచర్ల బిక్షపతిలు నియమితులయ్యారు. కాగా గ్రామ మాజీ సర్పంచ్ దండు సాయిలు గౌరవ అధ్యక్షుడిగా, దండు కొమురయ్య ముఖ్య సలహాదారుగా ఎన్నికయ్యారు. శ్రీ మడేలేశ్వర రజక సహాయ సహకార సంఘం సమావేశంలో దండు శ్రీనివాస్, నాంపల్లి రాజేందర్ తదితరులు కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. సంఘం ఈ నియామకాలను ఏకగ్రీవంగా ఆమోదించిందని కొమురయ్య వెల్లడించారు.

## ఈనెల 26న చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో ఈనెల 26న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు రజక సంఘం మండల అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి తెలిపారు. కేశవపట్నం బస్టాండ్ ఎదురుగా జరిగే ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, రజక కుల బాంధవులు, కార్మికులు, కర్షకులు హాజరు కావాలని ఆయన కోరారు. చాకలి ఐలమ్మ భూమి, భుక్తి, వ్యక్తి, చాకిరి విముక్తి కోసం రజాకారులను ఎదిరించిన వీరనారిగా గుర్తించబడ్డారని, ఈ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని తిరుపతి విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ స్ఫూర్తిని స్మరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## హనుమాన్ దేవాలయంకు నిత్య పూజలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్మించినటువంటి సంజీవ ఆంజనేయస్వామి దేవాలయం గత కొన్ని సంవత్సరాలుగా పూజలు నిర్వహించకపోవడంతో భక్తులు ఎవరు ఆలయం వరకు రాలేకపోయారు. మంగళవారం నుండి ఆలయంలోని పూజారి చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక నుండి రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. కావున గ్రామ ప్రజలు, భక్తులు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకోవాలని వారు కోరారు. రాబోయే రోజుల్లో నూతన కమిటి ఏర్పాటు చేసుకొని నిరంతరంగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



## పెద్దపల్లిలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం..

### - ఎల్లంపల్లి కి పెరిగిన ఇన్ ఫ్లో..

### - 38 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ద్రోని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మంగళవారం భారీ వర్షం కురిసింది. పెద్దపల్లి పట్టణంలో సాయంత్రం వేళ ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వాతావరణం లో ఒక్కసారిగా మార్పులు చేటు చేసుకున్నాయి. జోరు వర్షంతో రహదారులు జలమయమయ్యాయి. వాగులు వంకలు పొంగిపొర్లాయి. భారీ వర్షం ఉరుములు మెరుపులు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఎగువ కురుస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరుగుతుంది. శ్రీరామ్ సాగర్, కడెం ప్రాజెక్టు గేట్లను ఎత్తడంతో పాటు ఎగువ కురుస్తున్న వరద నీరు భారీగా వచ్చి చేరడంతో ప్రాజెక్టులోనీ 38 గేట్లను వదిలి దిగువకు నాలుగు లక్షల 28 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. 148.0 ప్రాజెక్ట్ లెవెల్ కాగా ప్రస్తుతం 147.27 లెవెల్ నీటి సామర్థ్యం ఉంది. 20.175 టీఎంసీ ల సామర్థ్యం గల ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం 18. 147 టీఎంసీల నీటి సామర్థ్యం ఉన్నట్లు అధికారులు తెలిపారు.మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు నదిలోకి వెళ్లొద్దని హెచ్చరించారు.

## కాంపౌండ్ వాల్ నిర్మాణం కై ప్రణవ్ కృషి

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి శ్రీ రామాంజనేయ దేవాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం నుండి మంజూరి కై కృషి చేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబుకు మల్లారెడ్డిపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయించిన ప్రణవ్ కు మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, పల్లెర్ల కిరణ్, కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్జీ-2,3 డివిజన్ లలో లాభాల వాటా పై కాంటాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

### - ఐ.ఎఫ్.టీ.యూ ఆధ్వర్యంలో...

**సూర్య, సెంటినరీ కాలనీ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల్లో సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఐ.ఎఫ్.టీ.యూ రాష్ట్ర కమిటీ నిరసన కార్యక్రమాన్ని ప్రకటించింది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆర్జీ-2,3 లోని అన్ని డిపార్ట్మెంట్ కాంట్రాక్టు కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసి ఎస్ఓటు జిఎం రామ్మోహన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగింది అన్నారు. సింగరేణి సంస్థకు వచ్చిన రూ.6094 కోట్ల లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఉందని, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పర్మనెంట్ కార్మికులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు. పర్మినెంట్ కార్మికులకు 1,95,610 ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను 5500/- ప్రకటించడం. అంటే కాంట్రాక్ట్ కార్మికులను మోసం చేయడమే. సింగరేణిలో గుర్తింపు సంఘం ప్రాతినిత్య సంఘులు కాంట్రాక్టు కార్మికులకు ఏ మాత్రం లాభాల వాటా పెంచడానికి ప్రయత్నం చేయలేదు. ఏదైనా చేస్తే మేమే చేయాలి అంటూ కాంట్రాక్టు కార్మికుల దగ్గరికి వచ్చి మీటింగ్ లు పెట్టే ఏఐటీయూసీ, ఐఎన్టియుసి నాయకులు కాంట్రాక్టు కార్మికుల పక్షాన ఎందుకు మాట్లాడలేదు. కనీసం పదివేల రూపాయలైనా ఎందుకు ఇప్పించలేదో కాంటాక్ట్ కార్మికులకు సమాధానం చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు 20వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డివిజన్ నాయకులు పి రమేష్, పి రాజనర్సు, గట్టయ్య,సుగుణ, జి నర్సయ్య, పి మొండయ్య, రాయమల్లు,పోచం, శంకరమ్మ,అంజమ్మ, ఎం ఓదెలు, ఎన్.శ్రీనివాస్,విజయలక్ష్మి, నాగరాజు, సాయి,నరేష్, అజయ్, జి లింగయ్య, అక్కపాక రాయమల్లు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి ఆందోళనల ఫలితంగానే కార్మికులకు లాభాల వాటా

## - యాజమాన్యం ఏకపక్షంగా ప్రభుత్వం తో ప్రకటన చేయించడం సరికాదు

## - ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కంపెనీ వ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం లాభాల్లో వాటా ప్రకటించిందని, కానీ యాజమాన్యం గుర్తింపు సంఘం తో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని కార్మికులను, గుర్తింపు సంఘాన్ని అవమానపరిచిందని ఆ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం 2024-25 ఆర్థిక సంవత్సరం ఆర్జించిన లాభాలను వెల్లడించకుండా కాలయాపన చేయడంతో సెప్టెంబర్ 19 న లాభాలు ప్రకటించి 35 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సెప్టెంబర్ 20 న ముఖ్యమంత్రి ని కలిసి లాభాల్లో వాటా ప్రకటన, కార్మికుల ముఖ్యమైన పెండింగ్ సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం తో సెప్టెంబర్ 22 న యాజమాన్యం లాభాల్లో వాటా ప్రకటన కార్యక్రమంలో పాల్గొనాలని




గుర్తింపు సంఘంలో ఆహ్వానించగా తమ నాయకత్వం పాల్గొనడం జరిగిందని చెప్పారు. కానీ యాజమాన్యం సంస్థ కు వచ్చిన లాభాలను గుర్తింపు సంఘం తో చర్చించకుండా ఏకపక్షంగా ప్రభుత్వం తో ప్రకటన చేయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి లో లాభాల వాటా ప్రకటన విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న గత ముఖ్యమంత్రులు గుర్తింపు సంఘం, యాజమాన్యం తో చర్చలు జరిపి ప్రకటించే ఆనవాయితీ ఉందని, కానీ 2014 నుంచి కేసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రులను, ఎమ్మెల్యే ల సమక్షంలో వాటా ప్రకటన విధానాన్ని మార్చారని ఆయన ఆరోపించారు. ఇదే విధానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తుందని సరికాదని అన్నారు. గత కేసిఆర్ ప్రభుత్వానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏం తేడా ఉందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి రూ.ఆరువేల కోట్లకు పైగా లాభాలు వచ్చాయని, నాలుగు వేల కోట్ల రూపాయలు సంస్థ భవిష్యత్తు అవసరాల కోసం అని పక్కకు పెట్టి కేవలం 2360 కోట్ల రూపాయల నుంచి 34 శాతం వాటా ఇస్తున్నామని ప్రకటించినట్లు చెప్పారు. కాంట్రాక్టు కార్మికుల వల్లే లాభాలు వస్తున్నాయని చెబుతున్న యాజమాన్యం పది వేల రూపాయలు బోనస్ అడిగితే ఇవ్వకుండా రూ.5 00 పెంచిన తీరు గర్హనీయమని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వై.వి.రావు, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కందుకూరి రాజారత్నం, ఆర్జీ-2 బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, నాయకులు దాసరి శ్రీనివాస్, పెద్దెల్లి శంకర్, సంతోష్, అటికేటి రాజు, సమ్మి రెడ్డి, శంకర్ రావు,ఆకుల సురేష్, కీర్తి శేఖర్, రాజేందర్, తిరుపతి, వెంకటేష్, రాజయ్య, శ్రీకాంత్, పడాల కనకరాజు, గంగారపు చెంద్రయ్య, ఆ్రరాజేశ్వరరావు, జె.దేవయ్య, తాని రాజబాబు, కలవల జగన్నాథం, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్లేస్ లలో చెత్త వేస్తే జరిమానా..

## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**సూర్య, జమ్మికుంట**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి లోని ఎఫ్.సి.ఐ ప్రాంతంలో చెత్తను వేస్తున్నారని, అటువంటి వారికి భారీ జరిమానా విధిస్తామని మున్సిపల్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రతి వార్డుకు నిత్యం సూపర్ క్యారీ వ్యాన్లు, ట్రాక్టర్లు, ప్రతి రోజు వార్డులకు వస్తాయని, కానీ ప్రజలు గమనించక రోడ్లపై, ఎక్కడపడితే అక్కడ వేస్తూ దోమలు ప్రబలడానికి కారకులు అవుతున్నారని, పర్యావరణాన్ని పాడుచేస్తున్న వారిపై మున్సిపల్ కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన హెచ్చరించారు. మున్సిపాలిటీలో ప్రజలు అందరూ చెత్తను ఆరుబయట పారవేయకుండా మున్సిపల్ వాహనానికి అందిస్తున్నారని, కొంతమంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఎఫ్.సిఐ. ప్రాంతంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చెత్త తొలగించి జరిమానా బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సిపాయిలుగా పని చేస్తున్న చెత్తను రోడ్లపై వేయడం వల్ల పర్యావరణం కాలుష్యం అయి, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు గమనించి, చెత్తను మున్సిపల్ వాహనానికి అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, ఈఈ శ్రీకాంత్, పారిశుద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ మైన్స్ రెస్క్యూ కాన్ఫరెన్స్ లో డైరెక్టర్ ఎల్.వి.

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఇంటర్నేషనల్ మైన్స్ రెస్క్యూ కాన్ఫరెన్స్ లో సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ పాల్గొన్నారు. ఆస్ట్రియా దేశంలోని సాలీజ్బర్గ్ పట్టణంలో మంగళవారం జరిగిన కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొని ప్రసంగించారు. సింగరేణి లో మేజర్ రెస్క్యూ ఆపరేషన్ లు ఎదుర్కొంటున్న ఛాలెంజ్ సమస్యలు పై ప్రసంగించారు.



# ఈ నెల 25న హుండీ లెక్కింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరాహ స్వామి హుండీ ఆదాయం ఈనెల 25న నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో కొసానా కాంత రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు నెలలకు మారు ఈ హుండీ లెక్కించడం జరుగుతుంది. ఇటీవల స్వామి వారి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రస్తుతం హుండీ లెక్కింపు ఈనెల 25న గురువారం ఉదయం 10 గంటలకు శ్రీ ఆది వరాహ స్వామి ప్రాంగణంలోని కళ్యాణమండపంలో నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గలవారు హాజరు కావాలని వారు కోరారు.

# కిట్స్ లో క్యాంపస్ ప్లేస్ మెంట్స్

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఈఈఈ, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎస్ఎంఎస్ఎల్ కంపెనీ ఆధ్వర్యంలో క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలో పాల్గొనగా వారిలో 8 మందికి ఉద్యోగాలు లభించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్, ఉపాధి కల్పన శిక్షణాధికారిణి డాక్టర్ విజయ లక్ష్మి, డాక్టర్ యోగేష్ పుండలిక్, డాక్టర్ ఎస్. వంశీకృష్ణ, ఏ. అభిషేక్ రెడ్డి, బాల, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కట్న వేధింపుల కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2017లో నమోదైన కట్న వేధింపుల కేసులో నిందితుడు కూర అంజి రెడ్డికి గౌరవ కోర్టు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించింది.కూర నిర్మల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం అప్పటి డీఎస్పీ ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో సాక్ష్యాధారాలతో నిరూపణ అనంతరం ఈ తీర్పు వెలువడింది.ఈ కేసు విచారణలో ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, %ూ్రూూ% లు ఏ. పవన్, శ్రీమతి జాన్సీ, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ ఎన్. రాజేందర్ తదితరులు పాలుపంచుకున్నారు.

# 25,26న కంపెనీ స్థాయి పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమ దేవి స్టేడియంలోని సిఈఆర్ క్లబ్ లో ఈ నెల 25,26వ తేదీన కంపెనీ స్థాయి పోటీలు నిర్వహించబడుతాయని డిజిఎం సుదర్శనం, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జవ్వాజి అంజి తెలిపారు. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %డ% గేమ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కంపెనీ స్థాయి "షటిల్ బ్యాడ్మింటన్,టేబుల్ టెన్నిస్" పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఉద్యోగులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# రోడ్డు మంజూరు చేయించాలని మంత్రికి వినతి.

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో సీసీ రోడ్డు మంజూరు చేయించాలని గుండారం గ్రామానికి చెందిన జబ్బర్ ఖాన్ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు వినతిపత్రం సమర్పించారు. ఆర్ అండ్ బి రోడ్డు నుండి గ్రామ పంచాయతీ బోర్డు ద్వారా నూతన గ్రామ పంచాయతీ వరకు మిషన్ భగీరథ తవ్వకాల వల్ల రోడ్డు పూర్తిగా చెడిపోయిందని, దీంతో వర్షాకాలంలో పూర్తిస్థాయిలో గుంతల మయంగా మారిందని వాహనదారులకు, పాదాచారులకు వెళ్లేందుకు ఇబ్బందికరంగా మారిందని పూర్తిగా బురదమయంగా మారుతోందని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనికిగాను మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు.

# బ్రహ్మచరిని రూపం లో కనక దుర్గ అమ్మవారి దర్శనం.

**సూర్య, జగిత్యాల**



కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి అవరణలో నిర్వహిస్తున్న దుర్గ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళ వారం కనక దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. వేలాదిగా మాతలు, భక్తులతో అమ్మవారి మండపం కిటకిటలాడింది. సాయంత్రం పసుపు తో చేసిన హరిద్రాగణపతి ని భజ భజంత్రీల మధ్య ఎదుర్కొన్నారు. అమ్మవారిని ఇష్టమైన వివిధ రంగుల గాజుల అలంకరణతో కనక దుర్గా అమ్మవారు విశేషాంగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం దర్శనానికి వచ్చిన భక్తులకు బిక్షగా అన్నప్రసాదం చేసినట్లు కనకదుర్గ కమిటీ సభ్యులు తెలిపారు.



# వైభవంగా ముస్తాబైన సీ-2 దుర్గామాత

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని సీ-2 క్వార్టర్స్ లో దుర్గామాత విగ్రహం పలువురిని ఆకట్టుకుంటుంది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ కాలనీ వాసులందరూ కలిసి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సుందరంగా డెకరేషన్ చేశారు.

# ఘనంగా ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జనార్దన్ శర్మ, డాక్టర్ మీనాక్షిలు మాట్లాడుతూ... ఆయుర్వేద వైద్య విధానం మన దేశంలో ప్రాచీనమైన వైద్య విధానం అని, ఈ విధానంలో జబ్బులకు ఆయుర్వేద మందులు వాడిన ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవని అన్నారు. కరోనా తర్వాత ఆయుర్వేదం పట్ల ప్రజలకు మరింత నమ్మకం కుదిరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల శ్రీనివాస్ రెడ్డి, కోటోజు జ్యోతి రాణి, రావుల వేణు, కొలిపాక శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, శశిధర్, రాం ప్రసాద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# లాభాల వాటాలో కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఆర్జీ-3 టీబీజీకేఎస్ యూనియన్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

వాస్తవ లాభాలపై వాటా ఇవ్వకుండా సింగరేణి కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి చేసిన మోసంపై ఆర్జీ–3 టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికులతో మంగళవారం పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలతో నిరసన నిర్వహించారు. 2024–25 సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలు రూ.6394 కోట్లకు రూ.2360 కోట్లు మాత్రమే ప్రకటించి రూ.4034 కోట్లు పక్కకు పెట్టడం అంటే సింగరేణి కార్మిక వర్గానికి ఆర్థిక దోపిడీకి గురి చేయడమేనని ఆర్జీ–3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య విమర్శించారు. మంగళవారం ఆర్జీ–3 లోని ఓసీపీ–1,ఓసీపీ–2అడ్రియాల, సీహెచ్.పి, ఎస్&పీసీ కార్యాలయం వద్ద తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులంతా నల్లబ్యాడ్జీ ధరించి కార్మికులకు లాభాల్లో న్యాయమైన వాటా ఇవ్వలేదని నిరసన వ్యక్తం చేశారు. రూ.5 లక్షల లాభాల వాటా రావలసిన కార్మికుడికి రూ.లక్ష 95 వేలకే పరిమితం చేయ దం సింగరేణి కార్మిక వర్గం శ్రమను దోచుకో వడమేనని ఆరోపించారు. గత సంవత్సరం



సింగరేణి అభివృద్ధికి పక్కన పెట్టిన డబ్బులు ఏమయ్యాయో తెలియదు కానీ, ఈ సంవత్సరం 34శాతం లాభాలలో చెల్లిస్తామన్నామని చెప్పి రూ. 6394 కోట్లలో రూ.2360 కోట్లకే లాభాల వాటా చెల్లింపును పరిమితం చేయడమంటే వాస్తవ లాభాలలో 12.8శాతం మాత్రమే లాభాల వాటా కార్మిక వర్గానికి చెందిందన్నారు. ఇటువ ంటి ప్రక్రియ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే మొదలైందని, దీనిపై పోరాడాల్సిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు స్పందించకుండా ఆ కార్యక్రమంలో పాల్గొనడం శోచనీయమన్నారు. గత సంవత్సరం కూడా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మాత్రమే లాభాల వాటా కోతపై నిరసన ప్రకటించడం జరిగిందని, ఇకనైనా సింగరేణి కార్మిక సంఘాలు కార్మిక వర్గానికి జరుగుతున్న నష్టం పై కలిసికట్టుగా స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు ఆర్. కేశవరావు, దేవ శ్రీనివాస్, ఈసంపల్లి రమేష్, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఉరడి రమేష్, గట్టు శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీలు చిప్ప సురేష్,వి వి గౌడ్, దేవరకొండ తిరుపతి, కొత్తపల్లి సదానందం, వీరగోని సంతోష్ గౌడ్, కాంతి యాదవ్ నాయకులు పూసల శేఖర్, కొప్పుల సురేష్, గడ్డం మహేష్, బర్ల సుధాకర్, బొడ్డు సమ్మయ్య, కాసర్ల తిరుపతి, గాండ్ల సతీష్, పిడుగు సురేష్, ప్రదీప్ గౌడ్ రమేష్,చంద్రశేఖర్, తిరుపతి, రవీందర్,భాస్కర్, సుధాకర్, టి వెంకటేష్, గొట్టే శ్రీనివాస్, బండి రాజా గౌడ్, కుమార్, రాజేష్, రమేష్, తిరుపతిరావు, సంతోష్, ఎస్కే ముజఫర్ అలీ, కమటం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణిలో ఘనంగా బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను నిర్వహిద్దాం

**-ఆర్జీ-3 జీఎం సుధాకర రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలకు సంబంధించి తగిన ఏర్పాట్లను చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సూచించారు.మంగళవారం ఆయన సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించి తగు సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను నిర్వహించబడునని, ఈ వేడుకల్లో భాగంగా బతుకమ్మ ఆట– పాటలు నిర్వహించడం కోసం తగిన ఏర్పాట్లు చేయడమే కాకుండా ఉత్తమంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 10 ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేయబడునని అన్నారు. ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలతో విచ్చేసి ఈ వేడుకలను జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ వేడుకల్లో హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారితో పాటు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సర్వే అధికారి జనార్ధనరెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, డివైపిఎం వడ్లకొండ.సునీల్ ప్రసాద్, ఎస్ ఈ చక్రవర్తి, సివిల్ ఈఈ మనోజ్, తదితరులు ఉన్నారు.



### విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా ఉండేందుకు అదనపు బ్రేకర్ల ఏర్పాటు

**- జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం**

**సూర్య, ఇబ్రహీంపట్నం**



వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ తోపాటు విద్యుత్ సర ఫరలో అంతరాయం రాకుండా ఉండేందుకు అదనపు బ్రేకర్ల ఏర్పాటు చేసినట్లు జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం అన్నారు.మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామపూర్,వేములకుర్తి గ్రామాలలోని 33/11 కేవి సబ్‌స్టేషన్ లలో పిడర్ల కు బ్రేకర్ లను స్థానిక అదికారులు,సిబ్బంది తో కలిసి ప్రారంభం చేశారు. ఈసందర్భంగా ఎస్ ఈ సుదర్శనం మాట్లాడుతూ సబ్‌స్టేషన్ లలో రూ.20 లక్షలతో రెండుబ్రేకర్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు మరింత నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నమన్నారు.అన్ని సబ్‌స్టేషన్ లకు రెండవ ప్రత్యామ్నాయ 33కేవీ అంతర్గత లైన్లు నిర్మాణం చేస్తున్నామని అందులో దాదాపు 70 శాతం పూర్తి చేశామని తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సైతం అత్యంత తక్కువ సమయంలో రెండవ లైన్ నుండి విద్యుత్ సరఫరా పునరుద్దరి స్తామని తెలిపారు. రైతులకు లోడు భారం ఉంటే సిబ్బందిని ఆశ్రయిస్తే మరో ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయిస్తామన్నారు.అనతరం ఉన్నత అదికారులను విద్యుత్ సిబ్బంది శాలువలతో సన్మానించారు. ఈకార్యక్ర మంలో మెట్ పల్లి డివిజన్ డిఈ మధుసూదన్,డిఈ ఎంఆర్ టి రవింధర్ ,ఎడి ఎస్పి యం అనిల్ కుమార్, ఇంచార్జి ఎడిఈ అమరెందర్, ఇబ్రహీం పట్నం ఎఇ సతిష్, సబ్ ఇంజనీర్, రాజేశ్, ఎస్ ఎల్ ఐ పుల్లూరి సాంబ మూర్తి,లైన్ మైన్ కోలిపాక రాజు, తంగళ్ళ పెళ్లి శ్యామ్ ,అపరేటర్ శ్రీధర్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### కొండగట్టు అంజన్నను దర్శించుకున్న తెలంగాణ మాజీ డిప్యూటీ స్పీకర్ ,మాజీ ప్రభుత్వ విప్

**సూర్య, మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని మంగళ వారం తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత దర్శి ంచుకున్నారు ఈ సందర్భంగా వారి కి ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ తుల ఉమ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ సతీమణి దీవెన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీని వాస్ పోచమల్ల ప్రవీణ్ కుమార్ మిట్టపల్లి దశరథం బిఆర్ఎస్ మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

### సింగరేణిలో ఐ.ఈ.డీ డీజీఎంల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పలువురు ఐ.ఈ.డీ డీజీఎం లను యజమాన్యం మంగళవారం బదిలీ చేసింది. ఆర్జీ–3 డీజీఎం కాలేపు చంద్రశేఖర్ ను ఆర్జీ–2 డివిజన్ కు, ఆర్జీ–2 డీజీఎం బి.టి.మురళీ కృష్ణ ను ఎస్.టీ.పీ.పీ పవర్ ప్లాంట్ కు, ఎస్.టీ.పీ.పీ పవర్ ప్లాంట్ లో పని చేస్తున్న డీజీఎం ఎం.ప్రభాకర్ రావు ను ఆర్జీ–3 డివిజన్ కు బదిలీ చేశారు.

### మంథని డీ.ఎల్.పీ.ఓ గా కొమురయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని డివిజన్ పంచాయతీ అధికారిగా(డీ.ఎల్.పీ.ఓ) కొమురయ్య నియమితులయ్యారు. ఈయన వరంగల్ జిల్లాలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తూ, పదోన్నతి పై ఇక్కడికి బదిలీపై రావడం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్న కొమ్మెర సతీష్ ను బెల్లంపల్లి డివిజన్ డిఎల్పిఒ గా బదిలీ చేసిన విషయం విధితమే.

### లాభాల వాటాపై ఆర్జీ-3 సెక్యూరిటీ నిరసన

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో వాస్తవ లాభల నుంచి రూ.4034 కోట్లు పక్కన పెట్టి కేవలం రూ.2360 కోట్ల నుంచి మాత్రమే లాభాల వాటా ప్రకటించటం శోచనీయమని నిరసిస్తూ మంగళవారం ఆర్జీ–3 ఎస్%డ%పీసీ సెక్యూరిటీ సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. దీనికి వత్తాసు పలికిన ఏఐటీయూసీ, ఐఎన్ టీయూసీ, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు నిరసన గా టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు.

### తండ్రిని గెంటేసిన కొడుకు ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు

**సూర్య, జగిత్యాల టౌన్**

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన బైరగాని తిరుపతయ్య ను కొడుకు సోమవారం రాత్రి ఇంట్లోంచి గెంటివేశాడు.దీంతో సదరు వృద్ధుడు సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించారు.తన ఇంట్లో రాత్రి ఆశ్రయమిచ్చి మంగళవారం ఉదయమే తిరుపతయ్య కొడుకు, కొడలును సంఘ కార్యాలయంకి పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.వారు స్పందించి తిరుపతయ్యకు క్షమాపణ చెప్పి సమ్మతి పత్రం సంఘానికి రాసిచ్చి ఇంటికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథమ్,వెల్ముల ప్రకాష్ రావు, పి.హన్మంత్ రెడ్డి,కరుణ పాల్గొన్నారు.

### టీఎస్ బిసి సంక్షేమ సంఘం రామగిరి మండల అధ్యక్షుడిగా ముచ్చకుర్తి శ్రీనివాస్

**- నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ ,రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రామగిరి మండల అధ్యక్షుడిగా కల్వచర్ల మాజీ ఉపసర్పంచ్ ముచ్చకుర్తి శ్రీనివాస్ నియామకం అయ్యారు. ఈ మేరకు మంగళవా రం తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ ఉత్తర్వులు జారీ చేశా రు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్ తో కలిసి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ నియామక పత్రాన్ని శ్రీనివాస్ కు అందజేశారు. తక్షణమే ఈ నియామకం అమలులోకి వస్తుందని జిల్లా అధ్యక్షుడు శంకర్ తెలిపారు. రామగిరి మండలం లో బీసీ కులాలన్నిటిని సంఘటితం చేసి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముచ్చకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ నన్ను బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ కు, నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్ కు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. రామగిరి మండలం లో బీసీల ఐక్యత కోసం, తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం పటిష్టత కోసం కృషి చేస్తామన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పనిచేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో బిసి నాయకులు గుండోజు ప్రవీణ్ కుమార్, దండే సదానందం లు పాల్గొన్నారు. ముచ్చకుర్తి శ్రీనివాస్ నియామకం పట్ల కల్వచర్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

### కల్వచర్ల గ్రామంలో స్వచ్ఛత హే సేవా ఆరోగ్య శిబిరం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీలో స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామాఖ్య సంఘాల ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డాక్టర్ దేవేందర్ స్వశక్తి మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు అందించి, తగిన సూచనలు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉండటంతో పాటు, దాన్ని నివారించడానికి పోషకాహారం తీసుకోవడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంటా వెంకట రమణ రెడ్డి, సెర్ప్ సీసీ బండి శ్రీధర్, ఏ.ఎన్. ఎం తార, విఓఏ లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.